జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

రంగారెడ్డి | బుధవారం 23 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 60 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

## కరెంట్ కోతలతో రైతులు..
# తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఉప్పల వెంకటేష్ ఆగ్రహం



రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం రావిచెడు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యుత్ కోతలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ జైపాల్ యాదవ్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు,స్థానిక ప్రజలు విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని,రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని నినాదాలు చేశారు.అనంతరం జైపాల్ యాదవ్, ఉప్పల వెంకటేష్ లు మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందని మండిపడ్డారు.రైతులు,ప్రజలు విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పగలు,రాత్రి తేడా లేకుండా గంటల తరబడి కరెంట్ కోతలు విధిస్తున్నారని విమర్శించారు.ముఖ్యంగా వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వరి పంటలు,పత్తి,ఇతర పంటలు కీలక దశలో ఉండగా కరెంట్ లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు.

## గణేశ్ నిమజ్జనాలు ప్రశాంతంగా..
# సురక్షితంగా జరగాలి

### అధికారుల సమన్వయంతో పటిష్ఠ ఏర్పాట్లు
### స్టేషన్ల వారీగా నిమజ్జనాల పరిస్థితిపై సీపీ రమేశ్ సమీక్ష
### బందోబస్తుకు 465 మంది అదనపు పోలీసు సిబ్బంది



గణేశ్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేశ్ ఆదేశించారు.నిమజ్జనాలు పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని,ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. సైబరాబాద్ కమిషనరేట్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో

# కొంపల్లి సర్కిల్‌లో అక్రమ కట్టడాల జోరు..!



### అపర్ణ ఫేజ్--2లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు
### అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు
### జీరో పర్మిషన్‌తో మరో నిర్మాణానికి శ్రీకారం
### ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి



# నార్సింగి సర్కిల్ లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

**హైకోర్టు ఆదేశాలతో అప్రమత్తమైన నార్సింగి మున్సిపల్ అధికారులు**

**హైకోర్టు ఆదేశాల మేరకు భవన అనుమతుల ప్రదర్శన తప్పనిసరి**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి సర్కిల్-45 పరిధిలో అనధికార నిర్మాణాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సిద్ధమయ్యారు. హైకోర్టు ఔ్పా. చీ.27439 శీట 2026, తేదీ 20.08.2026 న ఇచ్చిన ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నట్లు నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి నిర్మాణ స్థలంలో భవన నిర్మాణ అనుమతి, ప్రొవిజనల్ సర్టిఫికెట్ ను ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా తప్పనిసరిగా ప్రదర్శించాలి. నార్సింగి సర్కిల్-45 పరిధిలో నిర్మాణాలు చేపడుతున్న యజమానులు, బిల్డర్లు, డెవలపర్లు, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ అందరూ తమ అనుమతి పత్రాలను సైట్ లో ప్రదర్శించాలని సూచించారు. ప్రదర్శించని ఎడల నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేస్తామని హెచ్చరించారు. 75 చదరపు గజాల కంటే తక్కువ విస్తీర్ణం గల స్థలాలకు అనుమతి అవసరం లేకపోయినా, సంబంధిత ప్రొవిజనల్ సర్టిఫికెట్ ను మాత్రం తప్పనిసరిగా సైట్ లో పెట్టాలని స్పష్టం చేశారు. మంజూరైన ప్లాన్ కు విరుద్ధంగా, అనుమతి లేకుండా చేపట్టే నిర్మాణాలపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రతిరోజూ తనిఖీలు చేస్తారని తెలిపారు. ముఖ్యంగా 75 గజాలకు పైబడిన స్థలాలను ముక్కలు చేసి సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానాన్ని దుర్వినియోగం చేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు పేర్కొన్నారు. అందరూ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టి మున్సిపల్ అధికారులకు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కెప్టెన్ వీర రాజా రెడ్డి స్ఫూర్తితో యువత దేశం కోసం పనిచేయాలి

**కెప్టెన్ వీర రాజా రెడ్డి 49వ జయంతి సందర్భంగా హబ్సీగూడ వాసుల ఘన నివాళులు**

**ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించిన కుటుంబ సభ్యులు**

**నివాళులర్పించిన హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి**





**ఉప్పల్,సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి** :జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరిలో ఉగ్రవాదులతో పోరాడుతూ వీరమరణం పొందిన భారతీయ సైనిక అధికారి స్వర్గీయ కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి 49వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఆయనకు ఘన నివాళులర్పించారు. కెప్టెన్ వీర రాజా రెడ్డి కుటుంబ సభ్యుల తో కలిసి హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి , డీసీసీ ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి . ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం, కంది శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ "హబ్సీగూడకు చెందిన కెప్టెన్ వీర రాజా రెడ్డి దేశానికే గర్వంగా నిలిచారని కొనియాడారు. కెప్టెన్ వీరారెడ్డి స్ఫూర్తితో నేటి యువత దేశం కోసం పనిచేయాలని పిలుపు నిచ్చారు.ఆయన ధైర్య సాహసా లను గౌరవిస్తూ ఇండియన్ ఆర్మీ నార్తన్ కమాండ్ 'ధృవ' స్మృతి చిహ్నం పై ఆయన పేరును లిఖించిందని హబ్సిగూడలో విగ్రహాన్ని ఏర్పాటు చేసి, వీరా రాజా రెడ్డి మార్గ్ ను పేరుగా నామ కరణం చేసిందని పేర్కొన్నారు. కెప్టెన్ వీర రాజా రెడ్డి జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో రెడ్డి సంఘం అధ్యక్షులు, డీసీసీ ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు రొండ్ల దామోదర్ రెడ్డి, హబ్సీగూడ వాస్తవ్యులు మల్లా రెడ్డి, శిరీష్ రెడ్డి, అజిత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, యాదవ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు, కెప్టెన్ వీర రాజా రెడ్డి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నేత మురళీ కృష్ణ ముదిరాజ్, గుండు రాజన్న, వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యశోద హైటెక్ సిటీ హాస్పిటల్ అరుదైన రికార్డు

**425 కిడ్నీ మార్పిడిలు విజయవంతం**

**బ్లడ్ గ్రూప్ వేరైనా మార్పిడి సాధ్యమేనా అని నిరూపించిన వైద్య బృందం**

**కిడ్నీ మార్పిడి వలన రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా పెరుగుతాయి**

**డాక్టర్ మురళి నాథ్ వుక్కడల**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** కిడ్నీ మార్పిడి వలన రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా పెరుగుతాయని యశోద హాస్పిటల్ డాక్టర్ మురళినాథ్ వుక్కడల పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ చికిత్స విభాగంలో అరుదైన రికార్డును నెలకొల్పింది. ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర చక్రవర్తి మరియు వారి బృందం ఇప్పటి వరకు 425 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను అత్యంత విజయవంతంగా నిర్వహించి, ఎంతో మంది బాధితులకు పునర్జన్మ ప్రసాదించారు. ఈ సందర్భంగా శంషాబాద్ లోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్య నిపుణులు కిడ్నీ మార్పిడిలో తాము సాధించిన విప్లవాత్మక పురోగతిని వివరించారు. సాధారణంగా కిడ్నీ మార్పిడికి రక్త గ్రూపులు కలవడం ప్రధానం. అయితే, యశోద హాస్పిటల్స్ బృందం బ్లడ్ గ్రూప్ వేరుగా ఉన్న రోగులకు కూడా విజయవంతంగా కిడ్నీ మార్పిడి నిర్వహించి, వారు ప్రస్తుతం ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేలా చేయడంలో విజయం సాధించింది.వయోభారంతో సంబంధం లేకుండా చికిత్స: శస్త్రచికిత్సల విషయంలో వయస్సు ఒక అడ్డంకి కాదని యశోద వైద్యులు నిరూపించారు. 60 ఏళ్ళ పైబడిన వృద్ధులలో కూడా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి, వారి ఆయుష్షును పెంచడంలో కీలక పాత్ర పోషించారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ఈ మైలురాయిని చేరుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్. మురళీ నాథ్ వుక్కడల మాట్లాడుతూ.. కిడ్నీ వైఫల్యంతో బాధపడే రోగులకు డయాలసిస్ అనేది కేవలం తాత్కాలిక ఉపశమనం




మాత్రమే. కానీ, కిడ్నీ మార్పిడి వల్ల రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయి. మా బృందం సాధించిన ఈ 425 ట్రాన్స్‌ప్లాంట్లు కేవలం సంఖ్య మాత్రమే కాదు, 425 కుటుంబాల్లో నిండిన వెలుగులు. రక్త గ్రూపులు వేరైనా కిడ్నీ మార్పిడి సాధ్యమే అన్న అవగాహన ప్రజల్లో పెరగాలి అని పేర్కొన్నారు. యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్, అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు అనుభవజ్ఞులైన వైద్య బృందంతో కిడ్నీ సంబంధిత వ్యాధులకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందిస్తూ, దేశంలోనే అత్యుత్తమ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌గా ఎదుగుతోందని తెలిపారు.

# హన్మసాయినగర్ లో త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణ పనులు.

**ఉప్పల్,సెప్టెంబర్ 22,ప్రజాజ్యోతి:** మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ డివిజన్ పరిధిలోని హన్మసాయినగర్ లో త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్టుగా మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. హన్మసాయినగర్ లో కొన్ని రోజులుగా రోడ్డు సమస్య ఉన్న విషయం తెలిసిందే. దీంతో రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీవాసులు రోడ్డు సమస్యను తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీవాసులతో కలిసి కాలనీలో పర్యటించారు. అనంతరం ఇదే విషయాన్ని ఎం ఎం సి కమీషనర్ వినయ్ కృష్ణ రెడ్డి దృష్టికి రజిత పరమేశ్వర్ రెడ్డి తీసుకెళ్లారు. హన్మసాయినగర్ లో తక్షణమే సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే పనులను చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దుబ్బ లక్ష్మ రెడ్డి,దాడి నరసింహారెడ్డి ,శామీర్పేట హనుమంత్ రెడ్డి,పూజల లక్ష్మణ్,కట్టకిష్టారెడ్డి, కంచ మీద శీను, అన్వర్ పాషా, మంద మురళి కృష్ణ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, నరసింహ, కట్ట వెంకటరెడ్డి, మంద సుమన్ కృష్ణారెడ్డి, బుడిగే



మల్లేష్, వెంకటేష్, గణేష్, శివారెడ్డి, జాంగిర్ గౌడ్, శేఖర్, గౌస్, ఫకీర్, చిన్న, పవన్, శ్రీశైలం, రాము, సురేష్, చారి, కరుణాకర్ రెడ్డి మరియు ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు

# రంగారెడ్డి జిల్లా డీసీసీ నూతన అధ్యక్షురాలు కు

**చిగిరింత పారిజాత నరసింహారెడ్డికి ఘన సత్కారం**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన శ్రీమతి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీ, ఐ ఎన్ టి యు సి, టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు, నాయకురాళ్లు ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన డిసిసి అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలతో సమన్వయంతో ముందు సాగాలని వారు ఆకాంక్షించారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా శ్రీ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ని నియమించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి,కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏ-బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉయ్యూరు శ్రీదేవి, మహేశ్వరం నియోజవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ సమత,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఉ టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ముద్దంగుల తిరుపతి,టీపీసీసీ లేబర్ సెల్ శేరిలింగంపల్లి నియోజకవర్గం జనరల్ సెక్రటరీ బ్రహ్మానందం నాగరాజ్, ఉమ్మడి మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అడ్వైజర్ ఉ మియాపూర్ డివిజన్ మాజీ వార్డు మెంబర్ సంగీత వీరేందర్ గౌడ్, ముద్దంగుల హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# 11వ ఆయుర్వేద దినోత్సవం

**ఆయుర్వేద వాక్ నిర్వహణ**






**ఉప్పల్ ,సెప్టెంబర్ 22,ప్రజా జ్యోతి** :పదకొండవ ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం జేఎస్ పి ఎస్ జిహెచ్‌ఎంఎస్ ఎన్ఎస్ఎస్ విభాగం కో ఆర్డినేటర్ డా దాసరి పార్థసారథి ఆధ్వర్యంలో ఆయుర్వేద వాక్ నిర్వహించడం జరిగింది సుమారు 300 వందల మంది విద్యార్థులు ఇందులో పాల్గొని ఆయుర్వేద హోమియో ఆయుష్ సంబంధిత నినాదాలతో నడకలో పాల్గొన్నారు ప్రిన్సిపాల్ డా లింగరాజు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య ప్రాశస్త్యం చరక శుశ్రుతుల సహకారాన్ని కొనియాడారు ఇందులో వైస్ ప్రిన్సిపల్స్ డా శ్రీనివాసరెడ్డి డా కృష్ణమూర్తి, ఆసుపత్రి సూపరిండెంట్ డా విజయ బోధన బోధనేతర వైద్య సిబ్బంది యన్,ఎస్,ఎస్, విద్యార్థులు పాల్గొన్నారు

# సంస్కృతి అవెన్యూస్ కాలనీ ఆధ్వర్యంలో ఘనంగా బొజ్జ గణపయ్య లడ్డూ వేలంపాట

**రూ.2,75,1156 లక్షలకు దక్కించుకున్న కూరుకోండల శ్రీనివాస్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలోగల సంస్కృతి అవెన్యూస్ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడి లడ్డూను నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో రూ.2,75,116 లక్షలకు కోరుకొండ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. కోరుకొండ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు లడ్డూను దక్కించుకోవడంతో నిర్వాహకులు, స్థానిక భక్తులు వారికి అభినందనలు తెలిపారు. అనంతరం గణేష్ మండపం వద్ద నుండి సన్నాయి వాయిద్యాలతో కాలనీవాసులు అందరు కలిసి ఉత్సాహపరితంగా జై గణేష్ అంటూ నినాదాలు చేస్తూ వారి ఇంటి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# బోరంపేటలో ఘనంగా గణనాథుడి లడ్డూ వేలం

**రూ.1.61 లక్షలకు లడ్డూను దక్కించుకున్న దప్పు అశోక్**

**పోటాపోటీగా సాగిన వేలం పాట.. భక్తుల్లో ఉత్సాహం**



**కుత్బుల్లాపూర్: సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** బోరంపేటలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగాయి. గణనాథుడి నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని బోరంపేట బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద లడ్డూ వేలం పాటను ఘనంగా నిర్వహించారు. లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొనడంతో వేలం పాట సందడిగా సాగింది. గణనాథుడి నిమజ్జనానికి తరలివెళ్లే ముందు నిర్వహించిన లడ్డూ వేలం పాటలో పలువురు భక్తులు పోటీపడ్డారు. ఒకరిని మించి మరొకరు వేలం పాడటంతో కార్యక్రమం ఆసక్తికరంగా మారింది. చివరకు బోరంపేటకు చెందిన దప్పు అశోక్ రూ.1,61,000లకు లడ్డూను దక్కించుకున్నారు. దీంతో అక్కడి భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

భక్తిశ్రద్ధల మధ్య సత్కారం

లడ్డూ వేలం పాటలో విజేతగా నిలిచిన దప్పు అశోక్‌ను వినాయక భక్త బృందం సభ్యులు ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి అభినందనలు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోరంపేటలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానికంగా మంచి స్పందన లభించింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు. యువత ఆధ్వర్యంలో ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.ఈకార్యక్రమంలో బోరంపేట బ్రదర్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, వినాయక భక్త బృందం సభ్యులు, స్థానిక యువకులు, భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహపురి కాలనీలో రూ.58 లక్షలతో నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం



**ఉప్పల్,సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** స్నేహపురి కాలనీ మెయిన్ రోడ్డులో రూ.58 లక్షల వ్యయం తో చేపట్టనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మంగళవారం ప్రారంభించారు.కాలనీ వాసుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేం దుకు ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్నేహపురి కాలనీ ప్రెసిడెంట్ ఎం.భూపాల్ రెడ్డి, అడ్వైజర్ డా. కె,జె,ఎన్ . రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ యాదవ రెడ్డి, ట్రెజరర్ బి. వెంకటస్వామి తో పాటు సభ్యులు శ్రీకర్ రెడ్డి, జ్ఞాన స్వరూప్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్, సోమశేఖర్,బి ఆర్,ఎస్,పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ మేడల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి సర్కిల్‌లో అక్రమ కట్టడాల జోరు..!

అపర్ణ ఫేజ్--2లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు

అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు

జీరో పర్మిషన్‌తో మరో నిర్మాణానికి శ్రీకారం

ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి



**కొంపల్లి, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** :-కొంపల్లి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ కట్టడాల కారణంగా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అపర్ణ ఫేజ్--2లో అక్రమ నిర్మాణాలు కొంపల్లి సర్కిల్ పరిధిలోని అపర్ణ ఫేజ్--2లో అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు జీరో పర్మిషన్‌తో మరో నిర్మాణానికి శ్రీకారం చుట్టినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు. నిర్మాణాలపై పర్యవేక్షణ లోపం, అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై కొంపల్లి సర్కిల్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మహంకాళి నగర్‌లో 15 రోజులుగా నీటి కష్టాలు.. స్పందించి మంజీరా నీటిని విడుదల చేయించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత



**కూకట్పల్లి సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి )** శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ నీటి సమస్యను పరిష్కరించి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత . శంశిగుడా ప్రధాన రహదారి పక్కన హెచ్ పి పెట్రోల్ పంప్ వెనకాల మంజీర నీరూ పదిహేను రోజులుగా రాక తీవ్ర ఇబందులు పడున్నామని స్థానికులు తెలుపగ అక్కడికి వెళ్లి సంబంధిత మేనేజర్కు కాల్ చేసి లైన్ మాన్ దిశల్ ను పిలిచి దగ్గరుండి నీటిని విడుదల చేయించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత, ఈసందర్బంగా జిల్లా గణేష్ లైన్ మాన్ దిశల్ తో మాట్లాడుతూ గత నెల క్రితం కూడా ఇలాగే చేశావని అప్పుడు డీజిఎం మరియు మనేజర్ కల్ చేయడంతో సమస్యను పరిష్కరించబడింది కానీ మల్లి ఇప్పుడు పునరావృతం కావడం మంచిది కాదని స్థానినికులు నీటి విడుదల విషయంలో కాల్ చేసిన సరియైన సమాధానం ఇవ్వకపోవడం మంచిది కాదని ప్రవర్తన మార్చుకొని నీటి విడుదల విషయంలో ఎలాంది అలసత్వం ప్రదర్శించకుండా వారికి కేటాయించిన సమయంలో నీటిని సరియైన పద్ధతిలో విడుదల చేయాలని లేని పక్షంలో స్థానిక ఎమ్మెల్యే గాంధీ పిర్యాదు చేసి చేర్యాతీసుకునే విదంగా చేసుకోవద్దని చెప్పడం జరిగింది ఈ సందర్భంలో స్థానికులు మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా ఏకదంతా గణనాథుడి నిమజ్జనం

. భవానీనగర్‌లో కన్నులపండువగా గణేష్ శోభాయాత్ర



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 22.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి భవానీనగర్‌లో ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, అనంతరం గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భారీ సెట్టింగులు, అలంకరణల నడుమ గణనాథుడు నిమజ్జనానికి బయలుదేరగా భక్తులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడి లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. వేలం పాటలో వెంకటాచారి రూ. 32 వేలకు ఒక లడ్డూను దక్కించుకోగా, మరో లడ్డూను పవన్ కుమార్ రూ. 43 వేలకు సొంతం చేసుకున్నారు. కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ హాజరై గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ కార్యవర్గ సభ్యుడు ఏనుగుల తిరుపతి కూడా గణనాథుడిని దర్శించుకున్నారు. విజయవాడ, కేరళ ప్రత్యేక సెట్టింగులు, కళాకారుల ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఏకదంతా యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జయభేరి పార్క్‌లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

లడ్డూ వేలంలో రూ. 1.43 లక్షలు



**కొంపల్లి, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :-** జయభేరి పార్క్‌లోని అన్నపూర్ణ రాజరాజేశ్వర స్వామి దేవాలయం శివాలయంలో వినాయక చవితి 9వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు గణనాథునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం లడ్డూ, కలశం, కండువా వేలం పాటలను నిర్వహించారు. వినాయకుని లడ్డూ వేలం పాటలో ఆలయ చైర్మన్ ఆర్. సుజిత్ రెడ్డి రూ. 1,43,000కు లడ్డూను దక్కించుకున్నారు. కలశం వేలం పాటలో ఆలయ జాయింట్ సెక్రటరీ విర్పాల్ సింగ్ చౌహాన్, అనిత దంపతులు రూ. 12,000కు కలశాన్ని దక్కించుకున్నారు. కండువా వేలం పాటలో జయభేరి పార్క్‌కు చెందిన రిటైర్డ్ ఎస్ఐ టీ. నారాయణ రూ. 6,500కు కండువాను దక్కించుకున్నారు. వేలం పాటల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొని గణనాథునిపై తమ భక్తిని చాటుకున్నారు. లడ్డూ, కలశం, కండువా దక్కించుకున్న వారికి, వారి కుటుంబ సభ్యులకు అన్నపూర్ణ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో పాటు విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ ఆకాంక్షించింది.

## ఉప్పల్,రామంతాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి** : గణేష్ నవ రాత్రుల సందర్భం గా ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి . ఈ సందర్బంగా వారు మాట్లాడుతూవిఙ్ఞాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. రామాంతపూర్ మెయిన్ రోడ్డు డి మార్ట్ వద్ద లక్ష్మి గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం లో,ఉప్పల్ కుమ్మరి బస్తీ,ఉప్పల్ చాకలి బస్తీ,సౌత్ స్వరూప్ నగర్ హరీష్ మిత్రబృందం,ఉప్పల్ సాయి బాబా కాలనీ రోడ్డు నంబర్ 5, ఉప్పల్ శ్రీశ్రీ నగర్ కాలనీ, ఉప్పల్ భారత్ నగర్, శ్రీ రామ కాలనీ,గాంధీ నగర్ అరుంధతి కమ్యూనిటీ హాల్, వినాయక యూత్ అసోసియేషన్ గోకులే నగర్, రామంతాపూర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నా రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ ,సల్ల ప్రభాకర్ రెడ్డి వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

## సేవే లక్ష్యంగా బోడుప్పల్‌లో అన్న ప్రసాద వితరణ మహోత్సవం

టీఎన్ఎస్ బోడుప్పల్ అధ్యక్షుడు రామోలా శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం



**ఉప్పల్ ,సెప్టెంబర్ 22,ప్రజా జ్యోతి:** ఛత్రపతి శివాజీ మహారాజ్ టీమ్ ఆధ్వర్యంలో, తెలుగు నాడు స్టూడెంట్ యూనియన్ (టీఎన్ఎస్) బోడుప్పల్ అధ్యక్షుడు రామోలా శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ కార్యదర్శి వసునూరి సన్నీ, బోడుప్పల్ 12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ హాజరయ్యారు. ఉప్పల్ ఆంధ్రప్రభ రిపోర్టర్ వెంకన్నతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు తమవంతు సహకారం అందించడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.

# ఉప్పల్ నియోజకవర్గశీ అభివృద్ధి పనులు

యం యం సి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చ



**ఉప్పల్,సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి** :ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎం ఎం సి కమిషనర్ విజయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్ ను మర్యాద పూర్వకం గా కలిసి చర్చించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తదితర అభివృద్ధి పనులపై కమిషనర్ తో ఎమ్మెల్యే వివరంగా చర్చించారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కి అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు సాయి జన శేఖర్ పాల్గొన్నారు

## వీర సైనికుడు కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి 49వ జయంతి సందర్భం గా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘన నివాళులు



**ఉప్పల్,సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి** : హబ్సిగూడలోని వీర రాజా రెడ్డి మార్గ్ లో నిర్వహించిన వీర సైనికుడు కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి 49వ జయంతి కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..దేశ రక్షణ కోసం ధైర్యసాహసాలతో విధులు నిర్వర్తించి,దేశం కోసం చేసిన వీర సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి ధైర్యం,దేశభక్తి,త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదాయకశీ అని పేర్కొన్నారు.దేశ సేవలో ప్రాణాలను అర్పించిన వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ ప్రాంతానికి చెందిన నివాసితులు,స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొని కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి కి ఘననివాళులు అర్పించారు.

## కొంపల్లిలో ఘనంగా గణనాథుని పూజలు

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. అనంతరం అన్నదానం



**కొంపల్లి, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** :- కొంపల్లిలో జై గణేష్ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో గణనాథుని పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో గణేశుడిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కొంపల్లి డివిజన్ అధ్యక్షులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారం గోపాల్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, ఉపేందర్, జయభేరి గోపాల్ రెడ్డి, అంజితో పాటు దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు. గణనాథుని నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

## ఎలక్ట్రిసిటీ ఎస్ఈ రవిప్రసాద్ ను సన్మానించిన

కొత్తూరు మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

**కొత్తూరు సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని కొత్తూరు మున్సిపాలిటీలో "ప్రజా బాట" కార్యక్రమంలో భాగంగా రాజేందర్ నగర్ సర్కిల్ ఎలక్ట్రిసిటీ ఎస్ఈ రవిప్రసాద్ ను కొత్తూరు మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొత్తూరు మున్సిపాలిటీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలు అందించడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, కొత్తూరు ఏడి రవీందర్ నాయక్,కొత్తూరు ఎలక్ట్రిసిటీ ఏఈ రమేష్ గౌడ్, లైన్మెన్ శివకుమార్,రాజు,బాసు,బండి కృష్ణ,శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యాపిల్ టీవీ యాపిల్ ఆర్కేడ్‌తో పాటు యాపిల్ యొక్క కొత్తగా విస్తరించిన ఐక్లౌడ్

ఎయిర్‌టెల్ తన పోస్ట్‌పెయిడ్ ఆఫర్‌ను మెరుగుపరుస్తోంది



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** భారతదేశంలోని ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సేవా సంస్థలలో ఒకటైన భారతి ఎయిర్‌టెల్, తన ?999 మరియు అంతకంటే ఎక్కువ ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను యాపిల్ ఐక్లౌడ్‌ంతో మరింత మెరుగుపరుస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో ఇప్పుడు యాపిల్ టీవీ,యాపిల్ ఆర్కేడ్ కూడా చేర్చబడ్డాయి, ఇది తమ వినియోగదారులకు మరింత విలువను అందించడంతో పాటు, అప్‌గ్రేడ్ చేసుకోవడానికి మరో కారణంగా నిలుస్తుంది. ఎయిర్‌టెల్ యొక్క ఈ తాజా పోస్ట్‌పెయిడ్ ఆఫర్,యాపిల్ యొక్క కొత్తగా విస్తరించిన ఐక్లౌడ్ం సేవలను మిళితం చేస్తుంది. ఇది వ్యక్తిగత కంటెంట్‌ను సురక్షితంగా నిల్వ చేయడానికి,పంచుకోవడానికి, అలాగే యాపిల్ టీవీ యొక్క అవార్డు గెలుచుకున్న ఒరిజినల్స్‌కు,యాపిల్ ఆర్కేడ్ ద్వారా వందలాది అద్భుతమైన సరదా ఆటలకు యాక్సెస్‌ను అందిస్తుంది.ఈ కొత్త ఆఫర్ ?999 మరియు అంతకంటే ఎక్కువ ఫ్యామిలీ ప్లాన్‌లలో ఉన్న ఎయిర్‌టెల్ వినియోగదారులకు అందుబాటులో ఉంది.ఐక్లౌడ్‌ంతో,లక్షలాది మంది ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు తమ యాపిల్ పరికరాలలో తమ ఫోటోలు,ఫైళ్లు, పాస్‌వర్డ్‌లు, కాంటాక్ట్‌లు,ఇతర ముఖ్యమైన సమాచారాన్ని నిల్వ చేయడానికి,సింక్ చేయడానికి,యాక్సెస్ చేయడానికి వీలుంటుంది. వారి డేటా కూడా సురక్షితంగా బ్యాకప్ చేయబడుతుంది,దీనివల్ల కొత్త డివైజ్‌ను సెటప్ చేయడం సులభతరం అవుతుంది, అదే సమయంలో వారి డిజిటల్ జీవితం కనెక్ట్ చేయబడి, అందుబాటులో ఉంటుంది.ఆపిల్ టీవీ, ఆపిల్ యొక్క ప్రీమియం ఒరిజినల్ సిరీస్‌లు మరియు సినిమాలకు యాక్సెస్ ఇస్తుంది, అదే సమయంలో ఆపిల్ ఆర్కేడ్, యాడ్స్ లేదా ఇన్-యాప్ కొనుగోళ్లు లేకుండా గేమ్‌ల కేటలాగ్‌కు అపరిమిత యాక్సెస్‌ను అందిస్తుంది.?999 ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్, ముగ్గురు సభ్యులున్న కుటుంబానికి ఫాస్ట్‌లేన్ టెక్నాలజీ, స్పామ్ ప్రొటెక్షన్‌తో అపరిమిత డేటాను అందిస్తుంది, ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ సబ్‌స్క్రిప్షన్‌లకు యాక్సెస్ కూడా ఉంటుంది. ఆపిల్ ఐక్లౌడ్ం,ఆపిల్ టీవీ,ఆపిల్ ఆర్కేడ్‌లను జోడించడంతో, ఈ ప్లాన్ ఇప్పుడు కుటుంబాలకు మరింత విలువను అందిస్తుంది. ఇది కనెక్టివిటీ, ఎంటర్‌టైన్‌మెంట్, గేమింగ్,క్లౌడ్ స్టోరేజ్‌లను ఒకే పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లో మిళితం చేసి,కస్టమర్‌లు అప్‌గ్రేడ్ చేసుకోవడానికి,వారి పోస్ట్‌పెయిడ్ ప్లాన్ నుండి మరింత విలువను పొందడానికి మరో కారణాన్ని అందిస్తుంది.కస్టమర్‌లు ఎయిర్‌టెల్ యాప్ ద్వారా లేదా ఏదైనా ఎయిర్‌టెల్ స్టోర్‌ను సందర్శించడం ద్వారా ఈ ప్లాన్‌లకు సులభంగా అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు..భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ ఆప్స్ డైరెక్టర్ అమిత్ త్రిపాఠి ఇలా అన్నారు.ఎయిర్‌టెల్‌లో మేము, మా ప్రతిపాదనల ద్వారా మరింత విభిన్నమైన విలువను సృష్టిస్తూనే,మా వినియోగదారుల జీవితాలను సులభతరం చేసే మార్గాల కోసం నిరంతరం అన్వేషిస్తున్నాము. మొత్తం కుటుంబానికి ముఖ్యమైన కనెక్టివిటీ, వినోదం మరియు డిజిటల్ అనుభవాలను ఒకే ప్లాన్‌లో అందించాలనే ఈ నమ్మకం ఆధారంగానే మా ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లు రూపొందించబడ్డాయి.మా ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్ ఆఫర్‌లకు ఆపిల్ ఐక్లౌడ్ం, ఆపిల్ టీవీ మరియు ఆపిల్ ఆర్కేడ్‌లను జోడించడంతో, మేము ఈ ప్రతిపాదనను మరో అడుగు ముందుకు తీసుకువెళ్తున్నాము. దీని ద్వారా వినియోగదారులకు మరింత విలువను అందిస్తూ,ఎయిర్‌టెల్ అనుభవాన్ని మరింత ప్రతిఫలదాయకంగా మారుస్తున్నాము.

# పండుగలు ప్రశాంతంగా జరుపుకుని..
# సురక్షిత సమాజానికి కృషి చేయాలి

సీపీ బి. సుమతి పిలుపు

సౌజన్య కాలనీలో 'గణేష్ సురక్ష సంకల్ప్--2026'



**సికింద్రాబాద్, నేడు న్యూస్:** పండుగలను ప్రశాంతంగా, సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకుంటూ సురక్షిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి పిలుపునిచ్చారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బోయిన్‌పల్లి పోలీసుల ఆధ్వర్యంలో సౌజన్య కాలనీలో నిర్వహించిన 'గణేష్ సురక్ష సంకల్ప్--2026' కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ మహిళలు, యువతకు మహిళా భద్రత, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, రహదారి భద్రత, ఆహార భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.మహిళల భద్రత కోసం చేపడుతున్న 'సహచరి' కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలు, యువత, మహిళలు అప్రమత్తంగా ఉంటూ సమాజ శ్రేయస్సుకు తమవంతు సహకారం అందించాలని కోరారు.ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సందేశాలు, లింక్‌లను తెరవవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, బ్యాంకింగ్ వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీపీ సూచించారు. గణేష్ నవరాత్రి వేడుకల సందర్భంగా ప్రజల్లో భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని వివిధ గణేష్ మండపాల వద్ద ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీపీ శ్రీధర్, రోడ్ సేఫ్టీ డీసీపీ లక్ష్మి, మల్కాజిగిరి స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రామలింగ రాజు, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజు, ఎస్సైలు శ్రీ వర్ధన్, పాండు తదితర పోలీసు అధికారులు, స్థానికులు మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎన్ఎల్ఎన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, సునీల్ యాదవ్, సుభాష్ రెడ్డి, నర్సింహా రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు దృష్టి సారించాలి

**రైతుకు ఫార్మర్ ఐడీ తప్పనిసరి**

**రాజేంద్రనగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు సత్యనారాయణ**

**రామానుజాపూర్ గ్రామంలో క్షేత్ర సందర్శన, రైతు రిజిస్ట్రేషన్ పై అవగాహన**

**పాల్గొన్న రాజేంద్రనగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి శ్వేత**







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని రాజేంద్రనగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు సత్యనారాయణ పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని రామానుజాపూర్ గ్రామంలో ఆత్మ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు మంగళవారం రైతులకు వరి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. వరి విత్తనాల ఎంపిక, విత్తన నాణ్యత మరియు విత్తన శుద్ధి, నారుమడి మరియు నెలలోపు నాట్లు వేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను, కాలిబాటల ఆవశ్యకత, ఎరువుల యాజమాన్యం తదితర అంశాలపై చర్చించారు. శంషాబాద్ లో =చీ= 15048 , ధనిష్ఠ, సౌభాగ్య ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని రైతులు చెప్పారు.ఈ సందర్భంగా రైతులకు సూచనలు సలహాలతో పాటు వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని, రసాయనిక ఎరువుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. ప్రతి రైతుకు ఫార్మర్ ఐడీ తప్పనిసరి అని సెప్టెంబర్ 22 నుండి 30 వరకు గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్టు తెలిపారు. రైతు రిజిస్ట్రేషన్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, పంటల కొనుగోలు, ఎరువుల కొనుగోలు, పంట రుణాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను లేదా దగ్గరలోని మీ సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేత, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు అరుణశ్రీ, లక్ష్మీప్రసన్న,ఏఈఓ లక్షణ్,ఏటిఏం శ్రీవిద్య, రామాజుజాపూర్, బోటిగుడ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిగా "మమత" ఉద్యోగిగా బాధ్యత..!



**మేడ్చల్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** తల్లితనం, ఉద్యోగ బాధ్యతను సమన్వయం చేస్తూ ఓ ఉద్యోగిని అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. మేడ్చల్ పోస్టాఫీసులో గత నాలుగేళ్లుగా విధులు నిర్వహిస్తున్న మమత.. తన 10 నెలల బాబును భుజానికేసుకుని ఇంటింటికీ వెళ్లి పోస్టులు అందిస్తున్నారు. విధులకు హాజరవుతూనే చిన్నారిని తనతో పాటు తీసుకెళ్తూ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. తల్లిగా మమతను, ఉద్యోగిగా బాధ్యతను ఏకకాలంలో కొనసాగిస్తున్న మమత తీరు పలువురిని ఆకట్టుకుంటోంది. ఆమె విధి పట్ల చూపుతున్న అంకితభావం స్ఫూర్తిగా నిలుస్తోంది.

# భక్తి శ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు..!

లడ్డు వేలం పాటలో లడ్డును కైవసం చేసుకున్న కర్మార్ నరసింహ



**నందిగామ, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని వద్ద లడ్డు వేలం పాటలో లడ్డును కైవసం చేసుకున్న కార్మార్ నరసింహ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని కోరుకున్నానని అన్నారు. తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. భక్తి శ్రద్ధలతో భక్తి గీతాలతో ఆటపాటలతో గంగమ్మ ఒడికి వినాయకుని తరలించారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, పవన్ కుమార్, మహేందర్, బొమ్మగల నరసింహ, వంశీ, విజయ్, వెంకటేష్, సాయి, రాఘవేందర్, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘానికి నా మద్దతు ఉంటుంది : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి )** 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ ఇంద్ర సింగ్ నగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ కాలనీ నూతన సంక్షేమ సంఘం సభ్యులకు నా శుభాకాంక్షలు. కాలనీ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘానికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు మన్నే వినోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివ కుమార్ యాదవ్, కోశాధికారి పి.వెంకటేష్, సీనియర్ సిటిజన్స్ సభ్యులు మన్నే సత్తయ్య, గోపాల్ గౌడ్, సంపత్, ప్రభుదాస్, కాలనీ వాసులు పద్మా, జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడు విజ్ఞానానికి విజయానికి మార్గదర్శి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి

రంగాపూర్,ఇమ్ముల్ నర్వ గ్రామాలలో వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**నందిగామ, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):** విఘ్నేశ్వరుడు విజ్ఞానానికి విజయానికి మార్గదర్శి అని ప్రతి శుభకార్యం మొదలు పెట్టేముందు విఘ్నేశ్వరునికి మొదటి పూజ చేయడం మన సాంప్రదాయమని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.వినాయక చవితిని పురస్కరించుకొని షాద్ నగర్ నియోజకవర్గంలోని రంగాపూర్,ఇమ్ముల్ నర్వ గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్మూల్ నర్వ సర్పంచ్ లలిత గోపాల్, మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,మాజీ ఎంపిటిసి బాల్ రాజ్, నాయకులు ఇంద్రశేన రెడ్డి, అజయ్,శివ చారి,రంగపూర్ గణేష్,అవినాష్, నవీన్,అశోక్,రవి,కుమార్, మురళి ,మరియు చెన్నయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 14 గ్రామాల నిధుల నుంచి మున్సిపల్ ఖర్చుల వరకు.. ఆడిట్‌లో అసలు కథేంటి?

**ఎల్లంపేట్ మున్సిపాలిటీలో నిధుల లెక్కలు తేలనున్నాయా?**




**మేడ్చల్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపల్ కార్యాలయంలో జిల్లా ఆడిటింగ్ అధికారులు చేపట్టిన ఆడిటింగ్ ప్రక్రియ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత వారం రోజులుగా అధికారులు కార్యాలయానికి వస్తు పలు రికార్డులు, నిధుల వినియోగానికి సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా మున్సిపాలిటీలో విలీనమైన 14 గ్రామపంచాయతీలకు సంబంధించిన నిధులు, వాటి ఖర్చులు, ఆస్తులు, బకాయిలు, అలాగే మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం జరిగిన ఆర్థిక లావాదేవీలపై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. విలీనానికి ముందు గ్రామపంచాయతీల పరిధిలో వినియోగించిన నిధులు ఏ మేరకు ఉన్నాయి? ఏ పనులకు ఎంత మొత్తంలో ఖర్చు చేశారు? పనులకు సంబంధించిన బిల్లులు, అనుమతులు, తీర్మానాలు, చెల్లింపుల వివరాలు సక్రమంగా ఉన్నాయా? మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత వివిధ అభివృద్ధి పనులు, నిర్వహణ, ఇతర ఖర్చుల పేరుతో జరిగిన నిధుల వినియోగంలో నిబంధనలు పాటించారా? అనే అంశాలను ఆడిటింగ్ అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**అసలు అవినీతి జరిగిందా? జరిగితే ఎంతమేరకు?**

ఆడిటింగ్ ప్రక్రియ నేపథ్యంలో ప్రధానంగా ఇదే ప్రశ్న ఇప్పుడు స్థానికంగా వినిపిస్తోంది. నిధుల వినియోగంలో ఏవైనా అవకతవకలు, నిబంధనల ఉల్లంఘనలు లేదా ఆర్థిక లోపాలు బయటపడితే వాటి తీవ్రత ఎంత? ఎంత మొత్తానికి సంబంధించిన వ్యవహారాలు అనుమానాస్పదంగా ఉన్నాయనే అంశంపై కూడా ఆడిటింగ్ నివేదికతో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే ఇప్పటివరకు జిల్లా ఆడిటింగ్ అధికారులు ఎలాంటి తుది నిర్ధారణను అధికారికంగా వెల్లడించలేదు. ఆడిటింగ్‌లో పరిశీలించిన అంశాలు, గుర్తించిన లోపాలు, అభ్యంతరాలు, ఆర్థిక అవకతవకలకు సంబంధించిన వివరాలను అధికారులు గోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం. దీంతో ఆడిటింగ్ వెనుక అసలు ఏమి బయటపడనుందన్న ఆసక్తి నెలకొంది. ఆడిటింగ్ పూర్తయిన అనంతరం అధికారులు సమర్పించే నివేదికలో నిధుల వినియోగంపై అభ్యంతరాలు ఉన్నాయా? ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించారా? ఆర్థిక నష్టం జరిగిందా? జరిగితే ఎంత? బాధ్యత ఎవరిపై ఉంది? అనే ప్రశ్నలకు సమాధానాలు లభించే అవకాశం ఉంది. మొత్తంగా ఎల్లంపేట్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఈ ఆడిటింగ్ ప్రక్రియ కేవలం సాధారణ తనిఖీగానే ముగుస్తుందా? లేక గతంలో జరిగిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కీలక అంశాలు వెలుగులోకి వస్తాయా? అన్నది ఆడిటింగ్ నివేదిక తేల్చాల్సి ఉంది.

**ఎవరి హయాంలో ఎంత ఖర్చు?**

గ్రామపంచాయతీలుగా ఉన్న సమయంలో అందుబాటులో ఉన్న నిధులు ఎంత? అవి ఏ పనులకు వినియోగించారు? మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత వివిధ పథకాలు, అభివృద్ధి పనులు, నిర్వహణ, ఇతర అవసరాల పేరుతో ఎంత మొత్తం ఖర్చు చేశారు? ఆయా ఖర్చులకు సంబంధించిన రికార్డులు, బిల్లులు, అనుమతులు సక్రమంగా ఉన్నాయా? అనే అంశాలపై ఆడిటింగ్ అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇద్దరు కమిషనర్లు బదిలీ కావడం, ప్రస్తుతం మూడో కమిషనర్ విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో గత పాలనా కాలాల్లో జరిగిన ఆర్థిక వ్యవహారాలపై కూడా ఆడిటింగ్ నివేదికలో ఏమైనా అభ్యంతరాలు నమోదు అవుతాయా అన్న ఆసక్తి నెలకొంది. అయితే కేవలం కమిషనర్ బదిలీ కావడం లేదా పదవీకాలం ముగియడం ఆధారంగా ఎలాంటి అవకతవకలకు వారిని బాధ్యులుగా పేర్కొనడం సాధ్యం కాదు. ఆడిటింగ్ నివేదిక అధికారికంగా నమోదయ్యే అభ్యంతరాలు, ఆధారాలు, బాధ్యత నిర్ధారణపైనే వాస్తవాలు ఆధారపడి ఉంటాయి.

# యాపిల్ టీవీ యాపిల్ ఆర్కేడ్‌తో పాటు యాపిల్ యొక్క కొత్తగా విస్తరించిన ఐక్లౌడ్

**ఎయిర్‌టెల్ తన పోస్ట్‌పెయిడ్ ఆఫర్‌ను మెరుగుపరుస్తోంది**




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** భారతదేశంలోని ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సేవా సంస్థలలో ఒకటైన భారతి ఎయిర్‌టెల్, తన ?999 మరియు అంతకంటే ఎక్కువ ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను యాపిల్ ఐక్లౌడ్‌తో మరింత మెరుగుపరుస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో ఇప్పుడు యాపిల్ టీవీ,యాపిల్ ఆర్కేడ్ కూడా చేర్చబడ్డాయి, ఇది తమ వినియోగదారులకు మరింత విలువను అందించడంతో పాటు, అప్‌గ్రేడ్ చేసుకోవడానికి మరో కారణంగా నిలుస్తుంది.ఎయిర్‌టెల్ యొక్క ఈ తాజా పోస్ట్‌పెయిడ్ ఆఫర్,యాపిల్ యొక్క కొత్తగా విస్తరించిన ఐక్లౌడ్ం సేవలను మిళితం చేస్తుంది. ఇది వ్యక్తిగత కంటెంట్‌ను సురక్షితంగా నిల్వ చేయడానికి,పంచుకోవడానికి, అలాగే యాపిల్ టీవీ యొక్క అవార్డు గెలుచుకున్న ఒరిజినల్స్‌కు,యాపిల్ ఆర్కేడ్ ద్వారా వందలాది అద్భుతమైన సరదా ఆటలకు యాక్సెస్‌ను అందిస్తుంది.ఈ కొత్త ఆఫర్ ?999 మరియు అంతకంటే ఎక్కువ ఫ్యామిలీ ప్లాన్‌లలో ఉన్న ఎయిర్‌టెల్ వినియోగదారులకు అందుబాటులో ఉంది.ఐక్లౌడ్‌ంతో,లక్షలాది మంది ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు తమ యాపిల్ పరికరాలలో తమ ఫోటోలు,ఫైళ్లు, పాస్‌వర్డ్‌లు, కాంటాక్ట్‌లు,ఇతర ముఖ్యమైన సమాచారాన్ని నిల్వ చేయడానికి,సింక్ చేయడానికి,యాక్సెస్ చేయడానికి వీలుంటుంది. వారి డేటా కూడా సురక్షితంగా బ్యాకప్ చేయబడుతుంది,దీనివల్ల కొత్త డివైజ్‌ను సెటప్ చేయడం సులభతరం అవుతుంది, అదే సమయంలో వారి డిజిటల్ జీవితం కనెక్ట్ చేయబడి, అందుబాటులో ఉంటుంది.ఆపిల్ టీవీ, ఆపిల్ యొక్క ప్రీమియం ఒరిజినల్ సిరీస్‌లు మరియు సినిమాలకు యాక్సెస్ ఇస్తుంది, అదే సమయంలో ఆపిల్ ఆర్కేడ్, యాడ్స్ లేదా ఇన్-యాప్ కొనుగోళ్లు లేకుండా గేమ్‌ల కేటలాగ్‌కు అపరిమిత యాక్సెస్‌ను అందిస్తుంది.?999 ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్, ముగ్గురు సభ్యులున్న కుటుంబానికి ఫాస్ట్‌లేన్ టెక్నాలజీ, స్పామ్ ప్రొటెక్షన్‌తో అపరిమిత డేటాను అందిస్తుంది, ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ సబ్‌స్క్రిప్షన్‌లకు యాక్సెస్ కూడా ఉంటుంది. ఆపిల్ ఐక్లౌడ్ం,ఆపిల్ టీవీ,ఆపిల్ ఆర్కేడ్‌లను జోడించడంతో, ఈ ప్లాన్ ఇప్పుడు కుటుంబాలకు మరింత విలువను అందిస్తుంది. ఇది కనెక్టివిటీ, ఎంటర్‌టైన్‌మెంట్,గేమింగ్,క్లౌడ్ స్టోరేజ్‌లను ఒకే పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లో మిళితం చేసి,కస్టమర్‌లు అప్‌గ్రేడ్ చేసుకోవడానికి,వారి పోస్ట్‌పెయిడ్ ప్లాన్ నుండి మరింత విలువను పొందడానికి మరో కారణాన్ని అందిస్తుంది.కస్టమర్‌లు ఎయిర్‌టెల్ యాప్ ద్వారా లేదా ఏదైనా ఎయిర్‌టెల్ స్టోర్‌ను సందర్శించడం ద్వారా ఈ ప్లాన్‌లకు సులభంగా అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు..భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ ఆప్స్ డైరెక్టర్ అమిత్ త్రిపాఠి ఇలా అన్నారు.ఎయిర్‌టెల్‌లో మేము, మా ప్రతిపాదనల ద్వారా మరింత విభిన్నమైన విలువను సృష్టిస్తూనే,మా వినియోగదారుల జీవితాలను సులభతరం చేసే మార్గాల కోసం నిరంతరం అన్వేషిస్తున్నాము. మొత్తం కుటుంబానికి ముఖ్యమైన కనెక్టివిటీ, వినోదం మరియు డిజిటల్ అనుభవాలను ఒకే ప్లాన్‌లో అందించాలనే ఈ నమ్మకం ఆధారంగానే మా ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లు రూపొందించబడ్డాయి.మా ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్ ఆఫర్‌లకు ఆపిల్ ఐక్లౌడ్ం, ఆపిల్ టీవీ మరియు ఆపిల్ ఆర్కేడ్‌లను జోడించడంతో, మేము ఈ ప్రతిపాదనను మరో అడుగు ముందుకు తీసుకువెళ్తున్నాము. దీని ద్వారా వినియోగదారులకు మరింత విలువను అందిస్తూ,ఎయిర్‌టెల్ అనుభవాన్ని మరింత ప్రతిఫలదాయకంగా మారుస్తున్నాము.

# తలకొండపల్లి కేంద్రంగా కొత్త నియోజకవర్గం ఏర్పాటు చేయాలి




**తలకొండపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లాలో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ నేపథ్యంలో తలకొండపల్లిని కేంద్రంగా చేసుకుని కొత్త నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్ రోజురోజుకూ బలపడుతోంది.ఈ ప్రతిపాదన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారి ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రతిపాదిత కొత్త నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉండనున్నట్లు ప్రజలు కోరుతున్నారు.తలకొండపల్లి,ఆమనగల్,కడ్తాల్,కేశంపేట మండలాలను కలుపుకొని తలకొండపల్లి నూతన నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆయా మండలాల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.ప్రస్తుతం ఈ నాలుగు మండలాలు కల్వకుర్తి మరియు షాద్ నగర్ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉన్నాయి.కల్వకుర్తి నియోజకవర్గం పరిధి చాలా పెద్దగా ఉండటంతో తలకొండపల్లి,ఆమనగల్,కడ్తాల్ ప్రాంత ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దాదాపు 30 నుండి 40 కిలోమీటర్లు ప్రయాణించి ఎమ్మెల్యేను కలవాల్సి వస్తోంది.అదేవిధంగా షాద్ నగర్ నియోజకవర్గం కూడా విస్తీర్ణంలో పెద్దది కావడంతో కేశంపేట ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.నియోజకవర్గం పెద్దగా ఉండటం వల్ల అభివృద్ధి పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిధుల కేటాయింపులో కూడా ఈ మారుమూల మండలాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తున్నారు.అందుకే తలకొండపల్లి కేంద్రంగా కొత్త నియోజకవర్గం ఏర్పాటు చేస్తే పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.తలకొండపల్లి భౌగోళికంగా ఈ నాలుగు మండలాలకు మధ్యలో ఉండటం వల్ల అందరికీ అందుబాటులో ఉంటుందని చెబుతున్నారు.తలకొండపల్లి నియోజకవర్గం ఏర్పడితే ఈ ప్రాంతంలో విద్య,వైద్య,రోడ్లు,సాగునీటి రంగాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.రంగారెడ్డి జిల్లా మ్యాప్ లో ఈ నాలుగు మండలాలను కలిపి ఒకే నియోజకవర్గంగా చేస్తే రాజకీయంగా,సామాజికంగా అందరికీ న్యాయం జరుగుతుందని స్థానిక ప్రజాప్రతినిధులు,మేధావులు,యువకులు కోరుతున్నారు.ఈ మేరకు ప్రభుత్వం,ఎన్నికల సంఘం ఈ ప్రతిపాదనను పరిశీలించి తలకొండపల్లి నియోజకవర్గ ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# తలకొండపల్లి మండలంలో హెచ్‌పి గ్యాస్ సిలిండర్ల కొరత

**సిలిండర్ల కొరతతో వినియోగదారుల అవస్థలు**

**జిల్లా పౌరసరఫరాల అధికారి దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి**




**తలకొండపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలో హెచ్‌పి గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా ఏర్పడింది.గత నెల రోజులుగా చాలిచాలని స్టాక్ రావడంతో హెచ్‌పి గ్యాస్ స్టాక్ లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సాధారణంగా బుకింగ్ చేసిన 25 రోజుల్లో సిలిండర్ ఇంటికి రావాల్సి ఉండగా,బుక్ చేసిన ప్రతిసారి డీలర్ వద్దకు వెళితే "స్టాక్ లేదు,రేపు రండి" అని చెబుతున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో వంట గ్యాస్ కోసం ప్రజలు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.కూలీలు,రైతులు,మహిళలు గ్యాస్ ఏజెన్సీ చుట్టూ తిరగాల్సి వస్తోంది.కొందరు ప్రైవేట్ గ్యాస్ లను అధిక ధరకు కొనాల్సి వస్తోందని వాపోతున్నారు.పండుగల సీజన్ లో సిలిండర్ల కొరత ఏర్పడటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వెంటనే స్థానిక అధికారులు,హెచ్‌పి గ్యాస్ కంపెనీ ఉన్నతాధికారులు స్పందించి సిలిండర్ల సరఫరాను పునరుద్ధరించాలని,ప్రజలకు సకాలంలో గ్యాస్ అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ సమస్యపై జిల్లా పౌరసరఫరాల అధికారి దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొచ్చుపల్లి పెద్ద జంగయ్య (65) అనారోగ్య కారణంగా సోమవారం స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి వెంటనే మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.ఈ విషాద సమయంలో మానవతా దృక్పథంతో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.10వేలు గ్రామానికి చెందిన నాయకులు పొతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి రూ.2వేలు,గ్రామ ఉప సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి రూ.1,000 చొప్పున మొత్తం రూ.13వేల రూపాయలను మృతుడి భార్య నాగమ్మకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జగన్మోహన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,వార్డు సభ్యులు శేఖర్,శివలింగం జంగయ్య,లక్ష్మీదేవి వెంకటయ్య, భాగ్యచెన్నయ్య,( గామ నాయకులు ఎల్లయ్య,చెన్నయ్య, కృష్ణయ్య,రాములు,వెంకటయ్య,దశరథం,రబ్బానీ,లోకేష్,సుకేందర్,రమేష్ తదితరులున్నారు.

# పాతకోటతండాలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**తలకొండపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని పాతకోటతండా గ్రామపంచాయతీకి చెందిన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ పాత్లావత్ ధర్మ,ఉప సర్పంచ్ కాట్రావత్ గోపి,గ్రామ కార్యదర్శి గణేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల అర్హులైన పేద కుటుంబాలకు మరింత లబ్ధి చేకూరుతుందని,పారదర్శకంగా రేషన్ సరుకులు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కె.శంకర్,పి. లక్ష్మి,తిరుపతి,వి.సుశీల, శీను,పి.శ్రీను, పి.ప్రియాంక, ధర్మ,పి.జుమ్మీ, పండు,పి.దేశ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ మహాసభలకు జయప్రదం చేయండి

**ఏఐకేఎంఎస్ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు జైపాల్**

**28 నుంచి ఖమ్మంలో జాతీయ మహాసభలు.. పోస్టర్లు ఆవిష్కరణ**



**చేవెళ్ల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు జైపాల్ కోరారు. మంగళవారం చేవెళ్లలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ.. కేంద్రంలోని ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. అమెరికా, యూరప్ దేశాలతో చేసుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో విదేశీ పంట ఉత్పత్తులు దేశంలోకి భారీగా వస్తే మన రైతులు నష్టపోతారని అన్నారు. ఇప్పటికే పంటలకు సరైన ధరలు రాక, పెట్టుబడులు పెరిగి రైతులు అప్పుల పాలవుతున్నారని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. మహాసభలకు రైతులు, రైతు కూలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జె. శ్రీనివాస్, జి. వెంకటేష్, ఎం. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**ప్రభుత్వ బడులే.. భవిష్యత్తుకు బాటలు!**
**ప్రైవేట్ స్కూళ్లకు అనుమతులు ఇవ్వొద్దు..**
**సర్కారు బడులను బలోపేతం చేయాలి**
**ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**





**చేవెళ్ల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. విద్యార్థులకు నిస్వార్థంగా సేవలందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దే గురువుల పాత్ర సమాజంలో కీలకమని చెప్పారు. అవినీతికి తావులేకుండా విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల విద్యాధికారి పురం దాస్ అధ్యక్షతన నిర్వహించిన మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు.

**సర్కారు బడులను బలోపేతం చేయాలి**

ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం అనుభవం నిర్వహిస్తున్నారని కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రభుత్వం విద్యార్థులకు అనేక అవకాశాలు కల్పిస్తుందని తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయాలంటే ప్రైవేట్ పాఠశాలలకు విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వకూడదని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ బడుల్లోనే అన్ని వసతులు కల్పించి, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతున్నట్లు తెలిపారు.

**ప్రతిభకు కొదవ లేదు**

ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, వారి కృషితో విద్యార్థులు విద్య, క్రీడలు తదితర రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని యాదయ్య అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో అవకాశాలు కల్పిస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మంచి విద్య అందించాలని కోరారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం**

అనంతరం జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఎమ్మెల్యే కాలే యాదయ్య ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రాము గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి, ధవల్గారి గోపాల్‌రెడ్డి, మద్దెల శ్రీనివాస్, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, సర్పంచ్ గౌడిచెర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ఎంపీడీవో బన్సీలాల్, ఎమ్మార్వో కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ నగర్‌లో ఘనంగా విఘ్నేశ్వరుడి లడ్డూ వేలంపాట

**కులమతాలకు అతీతంగా ముస్లిం సోదరుడు జాఫర్ లడ్డూ దక్కించుకోవడంతో వెల్లువెత్తిన హర్షం**
**భక్తిశ్రద్ధలతో ముగిసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని లెనిన్ నగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. లెనిన్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయిలుతో పాటు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో తొమ్మిది రోజుల పాటు గణనాథుడికి ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణనాథుడి లడ్డూలకు నిర్వహించిన వేలంపాట కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పెద్ద లడ్డూను నాగేశ్వరరావు వేలంలో దక్కించుకోగా, చిన్న లడ్డూను ముస్లిం సోదరుడు జాఫర్ కైవసం చేసుకున్నారు. కులమతాలకు అతీతంగా జాఫర్ లడ్డూను దక్కించుకోవడం కాలనీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కాలనీవాసులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ జాఫర్‌ను అభినందించారు. భక్తులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో లడ్డూ వేలంపాట ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. అనంతరం లడ్డూ దక్కించుకున్న జాఫర్‌ను నిర్వాహకులు, స్థానికులు అభినందించారు. మత సామరస్యం, సోదరభావానికి లెనిన్ నగర్ వేదికగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. వేలంపాట అనంతరం సన్నాయి వాయిద్యాల నడుమ కాలనీవాసులంతా కలిసి “జై గణేష్” నినాదాలతో గణనాథుడిని భక్తిశ్రద్ధలతో సాగనంపారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.శఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు తారా సింగ్, వనం రాజు, రవీందర్ రెడ్డి, వెంకట రాజు, తౌర్య, శేఖర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిని వివక్షత లేని మండలంగా తీర్చిదిద్దడమే సివిఎంసి లక్ష్యం

**తలకొండపల్లిలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంపై మండల స్థాయి సమావేశం**
**పార్టీలకతీతంగా దళిత జాతి సమైక్యత కోసం ఐక్యంగా పోరాడుదాం**
**సివిఎంసి తెలంగాణఆంధ్ర ప్రదేశ్ మానిటరింగ్ కోఆర్డినేటర్ చిట్టిబాబు**





**తలకొండపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** తలకండపల్లి మండల కేంద్రంలో సిటిజన్స్ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మండల స్థాయి సమావేశం మంగళవారం తలకొండపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సివిఎంసి మండల కో ఆర్డినేటర్ డేవిడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం సివిఎంసి ఆధ్వర్యంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ తెలంగాణ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించాయి.ఈ కార్యక్రమానికి సివిఎంసి తెలంగాణఆంధ్ర ప్రదేశ్ మానిటరింగ్ కోఆర్డినేటర్ చిట్టిబాబు,తెలంగాణ రాష్ట్ర సివిఎంసి కన్వీనర్ నరసింహా లు హాజరై మాట్లాడుతూ...ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న దాడులు, వివక్షను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ చైతన్యవంతం కావాలని,చట్టంపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.బాధితులకు తక్షణ న్యాయం అందించడంలో సివిఎంసి కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఏదైనా దాడి జరిగినప్పుడు బాధితులు భయపడకుండా వెంటనే పోలీసులకు,విజిలెన్స్ కమిటీకి సమాచారం అందించాలని సూచించారు.కేసు నమోదు నుండి పరిహారం అందే వరకు కమిటీ బాధితులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అదేవిధంగా ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు, సంక్షేమ పథకాలపై కూడా చర్చించారు. విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో ఎస్సీ, ఎస్టీలకు రావాల్సిన రిజర్వేషన్లు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అని పర్యవేక్షించడమే సివిఎంసి ప్రధాన లక్ష్యమని వివరించారు.తలకొండపల్లిని వివక్షత లేని మండలంగా తీర్చిదిద్దాలని ఆ లక్ష్యంగా సివిఎంసి పనిచేస్తుందని పిలుపునిచ్చారు.అనంతరం మండలంలో ఎదురవుతున్న సమస్యలపై నాయకులు చర్చించారు.ప్రతి గ్రామంలో సివిఎంసి కమిటీలను బలోపేతం చేయాలని,యువతను చైతన్యవంతం చేయాలని తీర్మానించారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జోగు రమేష్,పూలే అంబేద్కర్ జ్ఞాన జాతర వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్,తలకొండపల్లి మండల కన్వీనర్ డేవిడ్,జిల్లా కమిటీ సభ్యులు దరువుల శంకర్,దళిత సంఘాల నాయకులు పబ్బతి వెంకటయ్య,బండగల్ల చందు,తూర్పు శ్రీను,మీసాల మహేష్,పోతుగంటి కుమార్,మల్లేష్,వెంకటయ్య,రాజు,శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# ఆశ్రయ్-ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** వనస్థలిపురం లోని ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం ఆశ్రయ్- ఆకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెవులు కళ్ళకు సంబంధించిన స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ ఎన్ టీ స్పెషలిస్ట్ డాక్టర్ శివరాములు, ఆడియోల జస్ట్ మిస్టర్ భార్గవరావు, విజన్ టెక్నీషియన్ మిస్ రూప పాల్గొని విద్యార్థులకు చెవి కళ్ళకు సంబంధించిన సమస్యలకు పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన మందులు, ఐ డ్రాప్స్,ఇయర్ డ్రాప్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కొంతమంది విద్యార్థుల్లో నత్తి సమస్య ఎక్కువగా ఉంటుందని దాంతో విద్యార్థులు మానసికంగా కృంగిపోతూ చదువులో వెనుకబడిపోతారని,నత్తి సమస్య పరిష్కారానికి బయట హాస్పిటల్ లో సుమారు ఐదు లక్షల వరకు వైద్యానికి ఖర్చవుతుందని, అంత పెద్ద మొత్తంలో ఖర్చు భరించడం మధ్యతరగతి ప్రజలకు తలకు మించిన భారమని, తమ సంస్థ ఆధ్వర్యంలో నత్తి సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని,ఎవరైనా విద్యార్థులు ఈ సమస్యతో బాధపడుతూ ఉంటే తమను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆశ్రయ్ ఆకృతి ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏలినో ప్రభావం తెలియని అజ్ఞానులు బీఆర్ఎస్ నాయకులు

**ఆమనగల్ చైర్‌పర్సన్ యాట గీతా నరసింహా ముదిరాజ్**



**తలకొండపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ప్రకృతి వైపరీత్యాలు,ఏలినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిందనే కనీస జ్ఞానం కూడా లేకుండా ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం హాస్యాస్పదమని ఆమనగల్ మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతా నరసింహా తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసి,వారి గోసను పట్టించుకోని వీరు ఈరోజు ఏ మొహం పెట్టుకుని ధర్నాలు చేస్తున్నారని ఘాటుగా ప్రశ్నించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ నిరంకుశ పాలనలో రైతులు పడ్డ కష్టాలు,విద్యుత్ లేక ఎండిపోయిన పంటలు సమాజం ఇంకా మర్చిపోలేదన్నారు.నాడు రైతుల ఆవేదనను అర్థం చేసుకోలేని నాయకులు నేడు ప్రజా ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా డ్రామాలాడుతున్నారని ధ్వజమెత్తారు.ప్రస్తుత విద్యుత్ కొరత వెనుక ఉన్న ప్రకృతి పరిస్థితులను,ఏలినో ప్రభావాన్ని గమనించకుండా రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడటం వారి అజ్ఞానానికి నిదర్శనమని పేర్కొన్నారు.పదేళ్లపాటు రైతులను దగా చేసిన చరిత్ర కలిగిన బీఆర్ఎస్ నాయకులను సమాజం ఏనాడో తిరస్కరించిందని,ఇప్పటికైనా ఇలాంటి చౌకబారు విమర్శలు,ధర్నాలు ఆపకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని చైర్‌పర్సన్ యాట గీతా నరసింహం హెచ్చరించారు.

# పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తా ఆచారి ఆశీస్సులు తీసుకున్న నీలకంఠ పాండు



**తలకొండపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** తనపై నమ్మకం ఉంచి తలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి నీలకంఠ పాండు మంగళవారం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు,బీజేపీ సీనియర్ నాయకులు తల్లోజు ఆచారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా నీలకంఠ పాండు మాట్లాడుతూ...నాపై నమ్మకంతో తలకొండపల్లి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జాతీయ నాయకత్వానికి,తల్లోజు ఆచారికి,పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తాని వెల్లడించారు.తలకొండపల్లి మండలంలో బీజేపీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేస్తాను ఆయన పేర్కొన్నారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తానని,ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ,జిల్లా కౌన్సిల్ సభ్యులు చెక్కల లక్ష్మణ్,తలకొండపల్లి మాజీ ఉపసర్పంచ్ అనిల్,పడకల్ ఉప సర్పంచ్ రాఘవేందర్,భగీరథ,బోల శ్రీను,ఈసరి శ్రీకాంత్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు ఏళ్ల సేవకు వందనం

**అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్**



**తలకొండపల్లి,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల బీజేపీ అధ్యక్షుడిగా 6 సంవత్సరాల పాటు పార్టీ బలోపేతం కోసం కృషి చేసే అవకాశం కల్పించిన జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారికి మాజీ మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్ మంగళవారం ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత 6 సంవత్సరాలుగా తనను ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవడంలో సహకరించిన,ప్రతి కార్యక్రమంలో తన వెన్నంటే నిలిచి పార్టీ బలోపేతానికి తోడ్పడిన మండల కమిటీ సభ్యులకు,రాష్ట్ర,జిల్లా నాయకులకు,బూత్ స్థాయి నాయకులకు,పెద్దలకు, మిత్రులకు, పత్రికా ,మీడియా మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఇన్నాళ్లు తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

# నిమజ్జనానికి బయలుదేరే వినాయకులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు చేపడతాం

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**





**ఉప్పల్, సెప్టెంబర్ 22,ప్రజా జ్యోతి :** వినాయక నిమజ్జనానికి బయలుదేరే వినాయకులకు ఎటువంటి ఆటంకం కలగకుండా రోడ్డు మరమ్మత్తులు చేయిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ బీరప్ప గడ్డ డివిజన్లోని పలు రహదారుల లో పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డ రోడ్లను జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కు నిన్న జరిగిన ప్రజావాణి లో తెలపడం జరిగింది.చెప్పిన వెంటనే రోడ్డు మరమ్మతులకు రెండు లోడ్ల బిటి ఏర్పాటు చేయడం జరిగింది, దానిని బాగా దెబ్బ తిన్న ప్రధాన రహదారుల లో దగ్గరుండి పర్యవేక్షిస్తూ రోడ్డు మరమ్మతులు చేపట్టడం జరిగింది. సమస్యలను విని స్పందించి బీటీ ఏర్పాటు చేసిన జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కు రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# నవాంద్గి సొసైటీ చైర్మన్‌కు ఘన సన్మానం



**బషీరాబాద్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవాంద్గి సొసైటీ నూతన చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్‌ను మంగళవారం బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో సొసైటీ చైర్మన్‌గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కి ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అభివృద్ధితో పాటు రైతులకు అవసరమైన సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు కృషి చేస్తానన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకరప్ప సొసైటీ వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ ఆర్.ఎం.పి డాక్టర్ నర్సింలు శ్రీకాంతు మధుసూదన్ కాశప్ప సతీష్ కుమార్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ డైరెక్టర్ నరసింహులుకు ఘన సన్మానం

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకుల అభినందనలు



**బషీరాబాద్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవాంద్గి సొసైటీ డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎంపికైన కొనిగేరి నరసింహులును జీవన్గి గ్రామంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జి. మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి సంగారెడ్డి వెంకటరెడ్డి భీమిరెడ్డి వెంకటరెడ్డి నాగిరెడ్డి డాక్టర్ చంద్రశేఖర్ నాగయ్య అనంతప్ప జగదీష్ నర్సింలు బాలకృష్ణ నర్సింలు గోపాల్ రాజు మహిపాల్ నారాయణ వీరేశం నజీర్ బాలప్ప మొగులప్పతో పాటు గ్రామ పెద్దలు, యువకులు నరసింహులును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ తనను సొసైటీ డైరెక్టర్‌గా ఎంపిక చేసినందుకు గ్రామ పెద్దలు, యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జీవన్గి గ్రామం నుంచి సొసైటీ డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎంపికయ్యే అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి, సహకరించిన గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ ద్వారా రైతులకు అందుబాటులో ఉండేలా పనిచేస్తానని పేర్కొన్నారు.

# విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 వర్కింగ్ ప్రెసిడెంట్ గ కోటపల్లి మండల కేంద్రానికి చెందిన ఎం డి గులాం ఎన్నిక.



**కోటపల్లి సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):** తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 వికారాబాద్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని కంపెనీ కార్యదర్శ కావలి వెంకటేష్ మరియూ సంయుక్త కార్యదర్శ జమీల్ జిల్లా మజి కార్యదర్శ జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో కోటపల్లి మండలకేంద్రానికి చెందిన ఎం డి గులాం వర్కింగ్ ప్రెసిడెంట్ గ ఎన్నిక కావడం జరిగింది అని గులాం మీడియా సమావేశం లో చెప్పడం జరిగింది తెలంగాణ విద్యుత్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గ ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. అలాగే అధ్యక్షుడిగా సి శేఖర్ , ఉపాధ్యక్షుడిగా డి,ఆంజనేయులు , కార్యదర్శిగా కె రామ్ ఆంజనేయులు ఎన్నికయ్యారు. మరియు ఎస్ సురేష్ కుమార్ కోశాధికారిగా ఎం మధు కార్ జెఎల్ఎం మరియు సి లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది.

# ఇబ్రహీంపట్నంలో దంత వైద్య శిబిరం



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం కమ్యూనిటీ హాల్లో దంత వైద్య శిబిరం నిర్వహించారు. డిఎంహెచ్ఓ డా. స్వర్ణకుమారి, కౌన్సిలర్ యాదగిరి శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 150 మందికిపైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, సిహెచ్సి సూపరింటెండెంట్ డా.శ్రీలత, డిప్యూటీ సివిల్ సర్జన్ డా. లక్ష్మీ ప్రసన్న, దంత వైద్య నిపుణులు డా.శ్రీలక్ష్మి, డా. కీర్తి, డా. ఉషాశ్రీ, పిపి యూనిట్ డా.సమీరా అస్రా, తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

సెప్టెంబర్ 24, 25 తేదీల్లో దోస్ట్ రిజిస్ట్రేషన్

మొత్తం 116 సీట్లు ఖాళీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి వివిధ కోర్సుల్లో మిగిలిన ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ పి. సురేష్‌బాబు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల వివరాలు ఇలా ఉన్నాయి.బీఏ ఇంగ్లీష్ మీడియంలో 2, బీఏ తెలుగు మీడియంలో 3, బీబీఏలో 1, బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్)లో 5, బీకాం (ఫైనాన్స్)లో 10, బీఎస్సీ (డెయిరీ అండ్ పౌల్ట్రీ మేనేజ్‌మెంట్)లో 38, బీఎస్సీ (లైఫ్ సైన్సెస్)లో 31, బీఎస్సీ (ఫిజికల్ సైన్సెస్)లో 26 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం 116 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.దోస్ట్--2026 నియమ నిబంధనల ప్రకారం స్పాట్ అడ్మిషన్లలో చేరే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని ప్రధానాచార్యులు స్పష్టం చేశారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో సెప్టెంబర్ 24, 25 తేదీల్లో కళాశాలకు హాజరై, కళాశాలలోనే దోస్ట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌ను సంప్రదించాలని కోరారు.

# షాపూర్ నగర్ "శ్రీ సిద్ధి వినాయక" గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద వితరణ



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి )** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా షాపూర్‌నగర్‌లోని భాస్కర్ హాస్పిటల్ స్ట్రెయిట్ లైన్ వద్ద శ్రీ సిద్ధి వినాయక గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి చేతుల మీదుగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తితో పాటు ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో ప్రజలను సంఘటితం చేయాలనే ఉద్దేశంతో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 1893లో గణేష్ ఉత్సవాలను సామూహికంగా నిర్వహించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు సామూహికంగా నిర్వహించడం ఆనవాయితీగా మారిందన్నారు. వినాయక ఉత్సవాల సందర్భంగా వివిధ వర్గాల ప్రజలు ఒకే వేదికపైకి వచ్చి భక్తిశ్రద్ధలతో కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలోపేతమవుతుందని తెలిపారు. యువత ముందుండి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు ముద్దాపురం సుదర్శన్ గౌడ్, నితిన్ కుమార్ గౌడ్ పురోహితులు, కాలనీవాసులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# ఘనంగా నాయినేని చంద్ర కాంత్ రావు జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయినేని చంద్ర కాంత్ రావు జన్మదినం సందర్భంగా కూకట్ పల్లి విశాల్ టవర్స్ ప్రాంగణంలో ఉన్న వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, ఐక్యత యూత్ అసోసియేషన్ సభ్యులు క్రాంతి, విక్రమ్, వినయ్, సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం మహేష్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్హులైన అందరికి పెన్షన్

ఇది కాంగ్రెస్ కే సాధ్యం

గ్రామ సర్పంచ్ బోయిని మంజుల బిచ్చన్న



**తాండూరు,పెద్దేముల్,సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :-** అర్హులైన అందరికీ కూడా ప్రభుత్వం అందించే పెన్షన్ సదుపాయం పొందేందుకు అవకాశం ఉందని పెద్దేముల్ మండలం గోపాల్ పూర్ గ్రామ సర్పంచ్ బోయిని మంజుల బిచ్చన్న గుర్తు చేశారు. మంగళవారం రోజు గ్రామాన్ని సందర్శించిన మండల విద్యాధికారి నర్సింగ్ రావ్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో 31 దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ సదుపాయం పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు పెన్షన్ వంటి ప్రత్యేక సదుపాయాలను కూడా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో అర్హులైన అందరికీ అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన వారు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న 31 మంది దరఖాస్తులను అధికారులు పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రషీద్ పాషా , వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిచ్చన్న, బోయిని శివకుమార్ తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన సొల్లు బాలకిష్టయ్య సోమవారం రాత్రి మృతి చెందారు.గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ,ఆమె కుమారుడు సుధాకర్ ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు,మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే ఆయన స్పందించి బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.అనంతరం తమ ట్రస్టు ద్వారా తక్షణ సహాయంగా బాధిత కుటుంబానికి రూ.3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా గ్రామ ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి మరో రూ.2 వేల రూపాయలు సహాయంగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ,ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి,వార్డు సభ్యులు ఈటమోని అజయ్ యాదవ్,బేగరి ఆలివేలు,చెన్నయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు బండెల సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గంజి శ్రీనివాసులు,మాజీ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మొక్తాల జంగయ్య గౌడ్,కటికల మల్లేష్,కటికల శేఖర్ యాదవ్,శ్యాంసుందర్ రెడ్డి,రాఘవచారి,నిదురం యాదయ్య,సొల్లు మల్లయ్య,చెన్నయ్య యాదవ్,సొల్లు రాజు,ఆవుల బాలకిష్టయ్య,బైండ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మగూడలో వినాయక అన్నప్రసాదన వితరణకు విశేష స్పందన





**మేడ్చల్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** గుండ్లపోచంపల్లి 299 డివిజన్ పరిధిలోని మైసమ్మగూడలో గ్యాంగ్ ఆఫ్ వార్స్ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుండ్లపోచంపల్లి మాజీ కౌన్సిలర్, 299 డివిజన్ మాజీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి, గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్యాంగ్ ఆఫ్ వార్స్ యువత సాయిపేట శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. యువత ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహించడం అభినందనీయమని శ్రీనివాస్ అన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుతున్న యువతను ఆయన అభినందించారు. కార్యక్రమంలో 299 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, మాధవ్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, సత్యనారాయణ, మహేష్, గ్యాంగ్ ఆఫ్ వార్స్ యువత సభ్యులు కన్నా, సుంకరి భాస్కర్, దాది మల్లేష్, సుంకరి మల్లేష్, సుంకరి సందీప్, చింత బబ్లు, విలతి భాగ్యలక్ష్మి తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 'పూటకూళ్ళవ్వ' నవల ఆవిష్కరణ

ప్రముఖ రచయిత్రి మాదారపు వాణిశ్రీకి అభినందనల వెల్లువ



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ రచయిత్రి మాదారపు వాణిశ్రీ రచించిన 'పూటకూళ్ళవ్వ' నవలను దక్కన్ హెరిటేజ్ అకాడమి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో ఆవిష్కరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎస్.రఘు అధ్యక్షత వహించగా, నవతెలంగాణ అసోసియేట్ ఎడిటర్ కె.ఆనందాచారి నవలను ఆవిష్కరించారు. మణికొండ వేదకుమార్ ఆత్మీయ వాక్యాలు అందించగా, ప్రముఖ కవయిత్రి, విమర్శకురాలు డా.కొండపల్లి నిహారిణి నవలపై సమీక్ష చేశారు. సాధారణ జీవితం, మానవ సంబంధాలు, అనుబంధాలు, సంఘర్షణలను సహజంగా చిత్రించిన ఈ నవల తనకు ఆర్.కె. నారాయణ్ 'మాల్గుడి డేస్'ను గుర్తు చేసిందని డా.ఎస్.రఘు పేర్కొన్నారు. కె.ఆనందాచారి మాట్లాడుతూ పుస్తకాలు సమాజాన్ని ప్రతిబింబించడంతో పాటు దానితో సంభాషిస్తాయని 'పూటకూళ్ళవ్వ'లో జీవన వాస్తవికత, మానవ సంబంధాలకు ప్రాధాన్యం కనిపిస్తుందని అన్నారు. రచయిత్రి మాదారపు వాణిశ్రీ తన చుట్టూ కనిపించిన జీవితం, సామాజిక పరిస్థితులు, అనుభవాలే నవల రచనకు ప్రేరణగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డా.ఇడికోజు శ్రీనివాసాచారి సమన్వయం చేశారు. పలువురు రచయితలు, సాహితీవేత్తలు, పరిశోధకులు పాల్గొని వాణిశ్రీని అభినందించారు.

# ప్రమాద బాధితులకు సకాలంలో ప్రథమ చికిత్స


ఇద్దరు ట్రాఫిక్ పోలీసులకు ఏసీపీ శంకర్ రాజ్ అభినందనలు



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 22.(ప్రజా జ్యోతి):** అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులకు సకాలంలో ప్రథమ చికిత్స అందించిన ఇద్దరు ట్రాఫిక్ పోలీసులను త్రిముల్గిరి ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు అభినందించి సన్మానించారు.అల్వాల్ బస్టాప్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరికి పీసీ ఎస్. విజయ్ కుమార్ (143) వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించారు. అలాగే రసూల్‌పురా జంక్షన్ వద్ద విధుల్లో గాయపడిన హోంగార్డు కె. వీరశేఖర్‌కు పీసీ జి. కిరణ్ కుమార్ (9599) ప్రథమ చికిత్స అందించి గాంధీ ఆసుపత్రికి తరలించడంలో సహకరించారు.ట్రాఫిక్ సిబ్బందికి అందించిన ప్రథమ చికిత్స కిట్లు అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని ఏసీపీ తెలిపారు. పోలీసుల అప్రమత్తత, సేవాభావాన్ని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ వి. సర్దార్ నాయక్, ఎస్సై ఎన్.ఎస్.కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతలతో రైతులు.. తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

## కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఉప్పల వెంకటేష్ ఆగ్రహం



**తలకొండపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం రావిచెడు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యుత్ కోతలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ జైపాల్ యాదవ్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు,స్థానిక ప్రజలు విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని,రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని నినాదాలు చేశారు.అనంతరం జైపాల్ యాదవ్, ఉప్పల వెంకటేష్ లు మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందని మండిపడ్డారు.రైతులు,ప్రజలు విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పగలు,రాత్రి తేడా లేకుండా గంటల తరబడి కరెంట్ కోతలు విధిస్తున్నారని విమర్శించారు.ముఖ్యంగా వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వరి పంటలు,పత్తి,ఇతర పంటలు కీలక దశలో ఉండగా కరెంట్ లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు.గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత,నాణ్యమైన విద్యుత్ అందించిందని గుర్తు చేశారు.రైతులకు రైతుబంధు,రైతుబీమా,ఉచిత కరెంట్ ఇచ్చి అండగా నిలిచామని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థలన్నింటినీ భ్రష్టు పట్టించిందని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయడం లేదని,రైతులను పూర్తిగా మోసం చేస్తోందని విమర్శించారు.కరెంట్ కోతల వల్ల కేవలం రైతులే కాకుండా సాధారణ ప్రజలు,విద్యార్థులు,చిన్న వ్యాపారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గ్రామాల్లో రాత్రిపూట కరెంట్ లేకపోవడంతో మహిళలు,వృద్ధులు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ కోతలను నిలిపివేసి,వ్యవసాయానికి 24 గంటల నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల,నియోజకవర్గ స్థాయిలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని,వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కౌకూర్ బస్ స్టాప్ జంక్షన్‌లో తృటిలో తప్పిన పెను ప్రమాదం

## పాత విద్యుత్ స్తంభాలను తొలగించి జంక్షన్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలి: తుడిమెళ్ల మల్లికార్జున్

**అల్వాల్ , సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** కౌకూర్ బస్ స్టాప్ జంక్షన్ వద్ద మంగళవారం తృటిలో పెను ప్రమాదం తప్పింది. తుప్పుపట్టిన 11 కేవీ విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న ఇంటర్నెట్ కేబుళ్ల కారణంగా ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. డైనమిక్ మాస్ లీడర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

నాలుగు చక్రాల గూడ్స్ వాహనం జంక్షన్ మీదుగా వెళ్తున్న సమయంలో వాహనానికి వేలాడుతున్న ఇనుప పరికరాలు ఇంటర్నెట్ కేబుళ్లకు తగలడంతో మూడు విద్యుత్ స్తంభాలు విరిగి కూలిపోయాయని తెలిపారు. అందులో ఒక ఇనుప స్తంభం ×హీరూా ఐ ఏ ఏ స్ పడిందని వివరించారు. ప్రమాద సమయంలో ప్రజలు, వాహనదారులు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నప్పటికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టకరమన్నారు.కౌకూర్ బస్ స్టాప్ జంక్షన్ అత్యంత రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతమని, ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటారని మల్లికార్జున్ తెలిపారు. ఇలాంటి ప్రాంతాల్లో పాత, తుప్పుపట్టిన విద్యుత్ స్తంభాలు ఉండటం ప్రమాదకరమని, అధికారులు దీనిని తీవ్రంగా పరిగణించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

అదేవిధంగా కౌకూర్ బస్ స్టాప్ జంక్షన్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని రోడ్డు విస్తరణ, అవసరమైన చోట్ల విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడం, 11 కేవీ, ఎల్‌టీ విద్యుత్ లైన్లను క్రమబద్ధీకరించడం, వేలాడుతున్న ఇంటర్నెట్ కేబుళ్లను సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే డ్రైనేజీ, వీధి దీపాలు, ట్రాఫిక్ నిర్వహణతో పాటు ఇతర మౌలిక వసతులను మెరుగుపరిచి ప్రజలు, వాహనదారులకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని కోరారు.

కౌకూర్ బస్ స్టాప్ జంక్షన్ అభివృద్ధి, ప్రజల భద్రత కోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక




ప్రణాళిక రూపొందించి పనులను త్వరితగతిన చేపట్టాలని తుడిమెళ్ల మల్లికార్జున్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్తి రెడ్డి, ఎన్ను వెంకట రెడ్డి, గోమారం అంజి రెడ్డి, పేరుపల్లి శ్రీనివాస్, శాపర్తి శంకర్, విజయ్ ముదిరాజ్, రూపేష్ ముదిరాజ్, చింటు, భారత్‌తో పాటు టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ సిబ్బంది వేణుగోపాల్, రమేష్, నికిల్ తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలో చీడపీడలు, తెగుళ్లపై రైతులకు అవగాహన

## గుమ్మరిగూడలో వరి పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి విజయచంద్ర

**షాబాద్ సెప్టెంబర్ 22 ( ప్రజాజ్యోతి ):** షాబాద్ మండలంలోని గుమ్మరిగూడ గ్రామంలో రైతుల వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర క్షేత్రస్థాయిలో సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. రైతులు అంజయ్య, హరికృష్ణ, క్రిష్ణయ్యలకు చెందిన వరి పొలాలను పరిశీలించిన ఆయన.. పంటలో చీడపీడలు, తెగుళ్ల లక్షణాలు, వాటి నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కాండం తొలిచే పురుగు, ఆకుముడత పురుగు, గోధుమరంగు దోమ వంటి ప్రధాన చీడపీడలను గుర్తించే విధానాన్ని వివరించారు. అలాగే అగ్గితెగులు, బ్యాక్టీరియా ఆకు ఎండుతెగులు వంటి వ్యాధుల లక్షణాలను రైతులకు తెలియజేశారు.కాండం తొలిచే పురుగు సోకినప్పుడు పిలకల దశలో మధ్య ఆకులు ఎండిపోయి సులభంగా బయటకు రావడం, కంకి దశలో తెల్ల కంకులు కనిపించడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. పొలాలను తరచూ పరిశీలించి, ఆర్థిక నష్టస్థాయిని దాటినప్పుడు మాత్రమే సస్యరక్షణ మందులు వినియోగించాలని సూచించారు.ఆకుముడత పురుగు ఆకులను ముడిచి లోపల ఉండి పచ్చని భాగాన్ని తినడం వల్ల ఆకులపై తెల్లటి లేదా పారదర్శక గీతలు కనిపిస్తాయని వివరించారు. గోధుమరంగు దోమ మొక్క అడుగుభాగంలో గుంపులుగా చేరి రసం పీల్చడం వల్ల మొక్కలు పసుపురంగులోకి మారి హాపర్ బర్న్ వచ్చే



అవకాశం ఉందన్నారు. అధిక నత్రజని వినియోగాన్ని తగ్గించి, పొలంలో నీటి యాజమాన్యాన్ని సక్రమంగా పాటించాలని సూచించారు.అగ్గితెగులు సోకినప్పుడు ఆకులపై మధ్యలో బూడిదరంగు, అంచుల్లో ముదురు గోధుమరంగు మచ్చలు ఏర్పడతాయని, కంకి మెడ భాగానికి సోకితే నెక్ బ్లాస్ట్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. బ్యాక్టీరియా ఆకు ఎండుతెగులు ఆకుల అంచులు, చివర్ల నుంచి పసుపురంగులోకి మారి క్రమంగా ఎండిపోయే లక్షణాలతో కనిపిస్తుందని వివరించారు. రైతులు అవసరం లేకుండా పురుగుమందులు పిచికారీ చేయకుండా, ఆర్థిక నష్టస్థాయి ఆధారంగా మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగం, సరైన నీటి యాజమాన్యం, కలుపు నివారణతో పాటు పొలాల్లో పురుగు ఉధృతి, తెగుళ్ల లక్షణాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని కోరారు. పంటలో సమస్యలు గుర్తించిన వెంటనే సమీప వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి, వారి సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని విజయచంద్ర రైతులకు సూచించారు.

## తహశీల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

**మణుగూరు తహశీల్దార్ కార్యాలయం సిబ్బందికి సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ సూచనలు**

**భద్రాద్రి కొత్తగూడెం** మణుగూరు తహశీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి రెవెన్యూ సిబ్బంది పనితీరును, ప్రజలకు అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు రెవెన్యూ అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులు, రెవెన్యూ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా వారి సమస్యలపై వెంటనే స్పందించాలని, పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిశీలించి పరిష్కరించాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు.కార్యాలయ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని,

## నిమజ్జనానికి నీరు అందించలి


**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**


**హుజురాబాద్ :** గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కెనాల్‌లో నీటిని విడుదల చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు.హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రస్తుతం కెనాల్‌లో తగినంత నీరు లేకపోవడంతో నిమజ్జనానికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. నిమజ్జనానికి అనుకూలంగా ఉండేలా వెంటనే ఎస్సారెస్పీ ద్వారా కెనాల్‌లో నీటిని విడుదల చేయాలని కోరారు. హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలకు ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేస్తే గణేష్ నిమజ్జన కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కెనాల్‌లో నీటిని విడుదల చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అల్లపురంలో వెలగని వీధి విద్యుత్ లైట్లు

అంధకారంలో కాలనీలు రెండు నెలలుగా చీకట్లోనే నడకా

నూతనంగా అమర్చిన పదిహేను రోజులకే కాలిపోయిన విద్యుత్ లైట్లు





**ధారూర్, సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి):** మండలం పరిధిలోని అల్లాపూర్ గ్రామంలోనీ రెండు కాలనీలో వీధి విద్యుత్తు లైట్లు వెలగక రెండు నెలలుగా ప్రజలు రాత్రిలో చీకట్లోనే నడకా సాగిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శినీ, గ్రామ సర్పంచ్ నీ పాలు మార్లు విన్నవించుకున్నా చొరవ చూపడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సభలలో సమస్యపై అడిగిన స్పందించడం లేదని వాపోయారు. ఈ రెండు కాలనీలో వీధి బల్బులు నూతనగా ఆమార్చిన పదిహేను రోజులకే పడవగా కాలనీలు అంధకారంగా మారాయని వాపోయారు. నాణ్యత లోపం వల్లే నూతన బల్బులు కాలిపోయినవని, వాటి స్థానంలో కొత్త బల్బులను రెండు నెలలు ఆయన అమర్చడం లేదని, దీంతో చీకట్లోనే నడక సాగిస్తున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ యువకులు, మహిళలు గ్రామపంచాయతీ కార్యదర్శినీ నిలదీసి అడిగిన నేడు, రేపు అంటూ కాలం వెలదీస్తున్నారు కానీ సమస్య ను పరిష్కరించాడం లేదన్నారు. ఉన్నత అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు, కాలని వసూలు కోరుతున్నారు.

# స్వర్ణధామా నగర్‌లో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని స్వర్ణధామా నగర్‌లో టీం ఏకదంతా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జనోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, మారేడ్‌పల్లి కృష్ణ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించారు. నిమజ్జనోత్సవంలో భాగంగా వివిధ దేవతామూర్తుల వేషధారణలతో కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డీజే దరువులకు యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. భక్తుల జైజై నినాదాలు, నృత్యాలతో స్వర్ణధామా నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది.భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు పలికి నిమజ్జనానికి తరలించారు.

# మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



**తలకొండపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నూకం శేఖర్ అనారోగ్యంతో సోమవారం మరణించారు.ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం మానవతా దృక్పథంతో మృతుని కుటుంబానికి తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్,వార్డు మెంబర్ వెంకటేష్ యాదవ్,నాయకులు రవికుమార్,దశరథ, సరుపా,విఠల్, శేఖర్,రాములు,రామాంజి,నర్సింహా,రమేష్,శివప్రసాద్ పాల్గొన్నారు.

## చౌటపల్లిలో ఘనంగా నవరాత్రి వేడుకలు

**తాండూరు :** తాండూరు మండలం చౌటపల్లి గ్రామపంచాయతీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పాటు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలు గ్రామస్తులను అలరించాయి. యువత, భక్తులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంచిర్యాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గణపతి నవరాత్రి వేడుకలు గ్రామ ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శాలిగామ బానయ్య, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన శంకర్ ఆర్ఎంపి, వార్డు మెంబర్ రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమయ్య, గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్ చీమల శంకర్, కమిటీ

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

## హస్మత్ పేట్ బోయిన్ చెరువులో నిమజ్జనమైన భవానీనగర్ ఏకదంతుడు



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి భవానీనగర్‌లో ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ప్రత్యేక అలంకరణలతో గణనాథుడి ని శోభాయాత్ర గా హస్మత్ పేట్ బోయిన్ చెరువు వద్దకు తరలించారు. అనంతరం భక్తుల జైజై నినాదాల మధ్య గణనాథుడిని నిమజ్జనం చేశారు.గణనాథుడికి వీడ్కోలు పలికేందుకు భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమనీయం చిన్నారి అక్షయ నృత్యం

సినీ నటుడు సుమన్ అభినందనలు



**షాబాద్ సెప్టెంబర్ 22 ( ప్రజాజ్యోతి )**సాంప్రదాయ అలంకరణలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం కన్నుల పండుగగా ఉందని సినీ నటుడు సుమన్ అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో అభినందన సంస్కృత సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి ఉత్సవాలలో భాగంగా 'అభినందన అక్కినేని పురస్కారని ఎంపికై కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలను తిలకించి వారిని అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆధునిక సమాజంలోనూ మన సాంప్రదాయ కళలపై మక్కువ పెంచుకుంటూ చిన్నారులు కూచిపూడి నృత్యాన్ని అభ్యసించడం అభినందనీయమన్నారు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన నాట్య నివేదాలయం కూచిపూడి గురువు భార్గవి శిష్య బృందం ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థులు తేజశ్రీ, నందిత, శ్రీయుక్త, ప్రణవి, ఆద్యశ్రీ, కాత్యాయిని, ఆరాధ్యతో పాటు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్తింగ్ రూపంలో మృత్యు ఉచ్చు.. మేక బలి

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఇంకెన్ని ప్రాణాలు బలి కావాలి?



**మేడ్చల్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధి 24వ వార్డు ఎల్లంపేట్ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏర్పడిన ఎర్తింగ్ సమస్య ఓ మూగజీవి ప్రాణాలను బలితీసుకుంది. డీఆర్ఎస్ పాఠశాల సమీపంలోని మంగళవం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఏర్పడిన విద్యుత్ ఎర్తింగ్ కారణంగా మేత కోసం అటువైపు వెళ్లిన మేకకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ షాక్ తీవ్రతకు మేక చర్మం కాలిపోయి పొగలు రావడంతో స్థానికులు ఈ ఘటనను గమనించారు. ఓ స్థానికుడు ఘటనను వీడియో తీసి మీడియా ప్రతినిధులకు పంపించారు. దీంతో ప్రమాదకరంగా మారిన విద్యుత్ ఎర్తింగ్ సమస్య వెలుగులోకి వచ్చింది. మేకకు బదులు అక్కడ మనిషి ఉంటే పరిస్థితి ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల సమీపంలోనే ఈ ప్రమాదకర పరిస్థితి ఉండటంతో విద్యార్థులు, ప్రజల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రమాదం జరిగిన తర్వాత కూడా అధికారులు స్పందిస్తారా? లేక మరో ప్రాణం పోయే వరకు వేచి చూస్తారా? అంటూ స్థానికులు నిలదీస్తున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఇంకెవరి ప్రాణాలు బలి కావాలి? జరగరాని నష్టం జరిగే వరకు అధికారులు కళ్లు తెరవరా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏర్పడిన ఎర్తింగ్ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించి ప్రజలకు ప్రమాదం లేకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ తోనే న్యాయం

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోటె శ్రీశైలం

గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా అంజయ్య, యూత్ అధ్యక్షుడిగా పాండు,



**యాచారం, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి);** ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటె శ్రీశైలం ఆధ్వర్యంలో నానక్ నగర్ లో గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డిసిసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముత్యాల వెంకటరెడ్డి పాల్గొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తాండ్ర అంజయ్య, యూత్ అధ్యక్షులుగా నక్క పాండు, ఉపాధ్యక్షులుగా గౌరారం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జోగు సత్తయ్య ఇతర కమిటీ కార్యవర్గ సభ్యుల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం శ్రీశైలం మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు గడపగడపకు చేరాలని, నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్తోనే న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చైతన్య రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలమోని రామకృష్ణ యాదవ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయ ప్రకాష్ గ్రామ ఉపసర్పంచ్ అనిత కృష్ణారెడ్డి, మేడిపల్లి నక్కర్త ఉప సర్పంచ్ దేంది మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల భాగస్వామ్యంతో గ్రామీణ సర్వే

వ్యవసాయ మార్పులపై ముఖచిత్ర రూపకల్పన

సహజ వనరుల పర్యావరణ కేంద్ర సౌజన్యంతో సర్వే



**యాచారం, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి);** దత్తత గ్రామమైన నల్లవెల్లిలో శాస్త్రవేత్తలు, విద్యార్థులు, సహాయ సిబ్బంది, గ్రామస్తులు భాగస్వామ్యంతో గ్రామీణ సర్వే నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, సహజ వనరుల పర్యావరణ కేంద్రం సంయుక్త సౌజన్యంతో మంగళవారం గ్రామీణ సర్వే (పిఆర్ఏ) ను నిర్వహించారు. సర్వేలో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ముఖచిత్ర పటాన్ని పొందుపరిచారు. ఈ సర్వేలో గ్రామంలోని ప్రజల కోసం ఏర్పాటుచేసిన వనరులు, అందుబాటులో ఉన్న అన్ని వనరుల్ని సూచిస్తూ ప్రత్యేకించి గత 15 - 20 ఏళ్లలో వ్యవసాయ విధానంలో వచ్చిన మార్పులను ముఖచిత్రంలో రూపొందించారు. గ్రామ అభ్యుదయ రైతుల సహకారంతో పలువురు గ్రామస్తులు ముఖచిత్రాన్ని రూపొందించారు. ప్రధానంగా ఈ సర్వే ద్వారా గ్రామంలోని సమస్యలు గుర్తించి స్థానిక వనరుల లభ్యత ఆధారంగా వాటిని పరిష్కరించుకునే సౌలభ్యం ఉంటుందని శాస్త్రవేత్తలు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కిషన్ నాయక్, సహజ వనరుల విభాగం సంచాలకులు డా రాములు, వ్యవసాయ అధికారులు, టీచర్లు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో లడ్డూల వేలం

తొలి లడ్డూకు రూ.40 వేలు.. రెండో లడ్డూ రూ.35 వేలు

తొమ్మిది లడ్డూలకు ఉత్సాహంగా వేలంపాట



**చేవెళ్ల, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని గొల్లగూడ గ్రామంలో హనుమాన్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూల వేలంపాట భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా సాగింది. ఆలయ ప్రాంగణంలో మొత్తం తొమ్మిది లడ్డూలను వేలం వేయగా గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలి లడ్డూను తూర్పు కృష్ణ రూ.40 వేలకు దక్కించుకోగా.. రెండో లడ్డూను పైలు భాస్కర్ రూ.35 వేలకు సొంతం చేసుకున్నారు. స్వామివారి ప్రసాదంగా భావించే లడ్డూలను దక్కించుకునేందుకు భక్తులు ఆసక్తిగా వేలంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేలంపాటకు గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెవుల నిర్మల నర్సింహులు, ఉపసర్పంచ్ ఇ. రాజేందర్‌గౌడ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ రాంచందర్, ఆలయ కమిటీ చైర్మన్ సి. శంకరయ్య, వైస్ చైర్మన్ కృష్ణ, ముకుందం గౌడ్, మనోహర్ గౌడ్, శంకర్, గురుప్రసాద్, కమిటీ సభ్యులు చంద్రయోళ్ల శ్రీశైలం, గ్రామ పెద్దలు, యువకులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి భారీ భద్రతా చర్యలు

మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో 36 గంటల పాటు మద్యం దుకాణాలు, బార్లు మూసివేత

**అల్వాల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** గణేష్ విగ్రహాల తుది నిమజ్జనం--2026 నేపథ్యంలో మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలు, ప్రజా ప్రశాంతతను కాపాడేందుకు పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా కమిషనరేట్ పరిధిలోని అన్ని వైన్, కల్లు దుకాణాలు మరియు రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లను 36 గంటల పాటు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ చట్టం--1968లోని సెక్షన్ 20 ద్వారా తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఆఫ్ పోలీస్-కమ్-అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ (ఎగ్జిక్యూటివ్) బి. సుమతి, ఐపీఎస్, ఈ ఉత్తర్వులు జారీ చేశారు.ఉత్తర్వుల ప్రకారం సెప్టెంబర్ 25, 2026 ఉదయం 6:00 గంటల నుంచి సెప్టెంబర్ 26, 2026 సాయంత్రం 6:00 గంటల వరకు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వైన్, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధ బార్లు మూసివేయాల్సి ఉంటుంది.అయితే స్టార్ హోటళ్లలోని బార్లు, రిజిస్టర్డ్ క్లబ్బుల్లోని బార్లకు ఈ ఉత్తర్వుల నుంచి మినహాయింపు కల్పించారు.గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. నిమజ్జన సమయంలో భారీగా ప్రజలు, భక్తులు తరలివచ్చే నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.ఉత్తర్వులను ఉల్లంఘించే వ్యక్తులు లేదా సంస్థలపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలకు అధికారాలు కల్పించారు. గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు, వ్యాపార సంస్థలు పోలీస్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.

## భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయిన భర్త



**ఉప్పల్ సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి ) :** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భార్యతో గొడవపడిన అనంతరం భర్త ఇంటి నుంచి వెళ్లిపోయి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఉప్పల్ చిలకానగర్‌లో నివాసం ఉంటున్న బుదోజు చంద్రశేఖర్, తండ్రి పేరు లింగం చారి, వయస్సు 40 సంవత్సరాలు, వృత్తి డ్రైవర్. పిల్లల స్కూల్ ఫీజు విషయంలో తన భార్యతో గొడవపడిన అనంతరం సోమవారం ఉదయం 10 గంటల సమయంలో తన ఇూా 13ఇూ 6552 నంబర్ గల ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అయితే, ఇంటి నుంచి వెళ్లిన అనంతరం తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తుల వద్ద ఆరా తీశారు. ఎంత వెతికినా చంద్రశేఖర్ ఆచూకీ లభించకపోవడంతో ఆయన భార్య బుదోజు రీటా ఉప్పల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి, అదృశ్యమైన చంద్రశేఖర్ ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**ఉప్పల్, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి )** ఉప్పల్ వరంగల్ బస్ స్టాప్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఉప్పల్ వరంగల్ బస్ స్టాప్ వద్ద ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులకు డయల్-100 ద్వారా సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, అక్కడ ఓ వ్యక్తి మృతిచెంది పడి ఉన్నాడు.మృతుడి వయస్సు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. మృతుడి కుడి చేతిపై "భజ్య" అనే పచ్చబొట్టు ఉంది. మృతుడు మెరూన్ రంగు చొక్కా, ఆకుపచ్చ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడి వివరాలు, గుర్తింపును తెలుసుకునేందుకు పోలీసులు పరిసర ప్రాంతాల్లో విచారణ చేపట్టారు. విచారణలో, సదరు వ్యక్తి గత కొన్ని రోజులుగా ఆ ప్రాంతంలో భిక్షాటన చేస్తూ అక్కడే ఉంటున్నట్లు స్థానికులు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రాథమిక విచారణలో మృతుడు అనారోగ్య కారణాలతో మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, మృతుడి పూర్తి వివరాలు, మృతికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఉప్పల్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## ప్రగతి కాలనీ ఫేస్ 2 లో ఘనంగా అన్నదాన కార్యక్రమం





**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం లెక్చరర్స్ కాలనీ డివిజన్ ప్రగతి కాలనీ పేజ్ 2 లో వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం కాలనీ అధ్యక్షులు ఎన్.వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మనసురాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి విచ్చేసి గణపయ్య విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కాలనీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ తో కలిసి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రగతి కాలనీ భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల కాలనీల నుండి మహిళలు భారీ సంఖ్యలో విచ్చేసి గణపయ్యను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విచ్చేసే భక్తుల కోసం ఎలాంటి అసౌకర్యాల ఏర్పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని, సుమారు 1000 మంది భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓబుల్ రెడ్డి, మురళీధర్ ముదిరాజ్, మహేష్,బిక్షం, హరిబాబు,గండి,సోను, ప్రభాకర్ గౌడ్,నర్సిరెడ్డి, శ్రీరాములు,రామలింగం, బిజెపి నాయకులు కడారి యాదగిరి,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 24న ఘనపయ్య నిమజ్జన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి స్వామివారి ఆశీస్సులు అందుకున్న భక్తులందరికీ కాలనీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అల్వాల్‌లో బాబా రామ్‌దేవ్ జీ మహా జాగరణ ఘనంగా నిర్వహణ



**అల్వాల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** అల్వాల్‌లో బాబా రామ్‌దేవ్ మిత్ర మండల్ ఆధ్వర్యంలో బాబా రామ్‌దేవ్ జీ మహా జాగరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా రామ్‌దేవ్ జీకి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు బాబా రామ్‌దేవ్ జీని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటీ సభ్యులు మహేంద్ర సింగ్, పారస్‌నాథ్, నేమిచంద్, పురణ్‌మల్, సునీల్ కుమార్, దినేష్ కుమావత్‌లతో పాటు ఇతర నిర్వాహకులు, భక్తులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.బాబా రామ్‌దేవ్ జీ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరి జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం, సమృద్ధి, ఆరోగ్యం, ఆనందం నిండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. కార్యక్రమం భక్తుల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.

# వైన్స్ లో వేట... మాస్టర్ మైండ్ అరెస్ట్..!

**పరారీలో ఉన్న ఉమా మహేష్ సహా ముగ్గురు పట్టివేత**

**నాగోల్ పోలీసుల ముమ్మర దర్యాప్తుతో 11కు చేరిన అరెస్టుల సంఖ్య**

**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో రౌడీషీటర్ నయీమ్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసులో ప్రధాన సూత్రధారిగా పోలీసులు పేర్కొంటున్న వ్యక్తితో పాటు మరో ఇద్దరు నిందితులను నాగోల్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రత్యేక బృందాలతో ముమ్మరంగా గాలింపు చేపట్టి పరారీలో ఉన్న నిందితులను ఎల్.బి.నగర్ పరిధిలో అదుపులోకి తీసుకున్నట్లు నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మంకు చెందిన కె. ఉమా మహేష్ అలియాస్ జేకే మహేష్ (34), సాయినగర్‌కు చెందిన మహమ్మద్ మున్నా అలియాస్ బోలె (47), ఖమ్మం జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన దుగ్గిరాల కార్తీక్ (29)లను అరెస్టు చేశారు. ఈ నెల 14న బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో నయీమ్‌పై వేటకొడవళ్లతో దాడి చేసి హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది.

**బాల్య స్నేహం.. కక్షగా మారిన విభేదాలు**

నయీమ్, ఉమా మహేష్ బాల్య స్నేహితులని పోలీసులు తెలిపారు. చిన్నతనం నుంచే నేర కార్యకలాపాలకు పాల్పడిన నేపథ్యంలో ఇల్లందు పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరిపై రౌడీషీట్లు ఉన్నట్లు వెల్లడించారు. కొంతకాలంగా ఇల్లందు, కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ సెటిల్‌మెంట్లకు పాల్పడుతూ తిరిగేవారని పేర్కొన్నారు. నయీమ్ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండగా, ఉమా మహేష్ ఖమ్మంలో సోలార్ ప్యానల్స్ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తి కక్ష పెరిగినట్లు దర్యాప్తులో వెల్లడైందని ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ తెలిపారు.

**ఖమ్మంలో స్కెచ్.. హైదరాబాద్‌లో హత్య**

నయీమ్‌ను హత్య చేసేందుకు ఈ నెల 13న ఖమ్మంలోని ఓ హోటల్‌లో ఉమా మహేష్ తన అనుచరులతో కలిసి పథకం రచించినట్లు పోలీసులు గుర్తించారు. మరుసటి రోజు ఖమ్మం నుంచి కారులో హైదరాబాద్‌కు వచ్చిన నిందితులు.. మున్నా ద్వారా నయీమ్‌కు ఫోన్ చేసి అతడి ఆచూకీ తెలుసుకున్నట్లు తెలిపారు. నయీమ్ బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో ఉన్నాడని నిర్ధారించుకున్న అనంతరం అక్కడికి వెళ్లినట్లు పేర్కొన్నారు.వైన్స్ వద్ద నయీమ్ కళ్లలో కారం చల్లి వెంబడించిన నిందితులు.. సిట్టింగ్ ఏరియాలో వేటకొడవళ్లతో దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు.

**పోలీసుల నిఘాకు చిక్కిన ప్రధాన సూత్రధారి**

హత్య అనంతరం ఉమా మహేష్‌తో పాటు పలువురు నిందితులు పరారయ్యారు. కేసును సీరియస్‌గా తీసుకున్న నాగోల్ పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషిస్తూ ముందుకు సాగిన పోలీసులు చివరకు ప్రధాన సూత్రధారి సహా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసులో ఇప్పటికే ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేయగా.. తాజాగా మరో



ముగ్గురి అరెస్టుతో మొత్తం అరెస్టుల సంఖ్య 11కు చేరింది. కేసులో మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ తెలిపారు.

**ఉన్నతాధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు**

మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి (ఐపీఎస్) ఆదేశాల మేరకు,ఎల్.బి.నగర్ డీసీపీ బి.అనురాధ,ఎల్.బి.నగర్ ఏసీపీ రవీందర్‌రెడ్డి, పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.కేసులో పరారీలో ఉన్న నిందితుల కదలికలపై నిఘా ఉంచి, సమన్వయంతో దర్యాప్తు సాగించి కీలక నిందితులను పట్టుకోవడంలో నాగోల్ పోలీసులు ప్రత్యేక చొరవ చూపారని ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ పేర్కొన్నారు.

# హిమాయత్ నగర్ మహాగణపతి లడ్డూ రూ 3 లక్షల 70 వేలకు దక్కించుకున్న మాల నరసింహ

**లడ్డూ ప్రసాదం దక్కించుకున్న మాల నరసింహకు శుభాకాంక్షలు**

**మొయినాబాద్: సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ వార్డు కార్యాలయంలో ప్రతిష్ఠించిన మహాగణపతికి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుని నవరాత్రి ఉత్సవాలు భక్తుల సందడి మధ్య వైభవంగా కొనసాగాయి. ప్రతిరోజూ గణపతికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ఉత్సవాల ముగింపు సందర్భంగా మహాగణపతి పవిత్ర లడ్డూకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో మాల నరసింహ రూ.3,70,000లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. భక్తి, విశ్వాసానికి ప్రతీకగా భావించే మహాగణపతి లడ్డూను వేలంలో దక్కించుకోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మాల నరసింహకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మహాగణపతి ఆశీస్సులతో ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. గణనాథుని కృపతో కుటుంబంలో



శాంతి, సౌభాగ్యం నెలకొనాలని భక్తులు కోరుకున్నారు. హిమాయత్‌నగర్ వార్డు కార్యాలయంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాలు భక్తుల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిశాయి. గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు,

# హిందీ మాట్లాడే అధికారులు తెలుగు నేర్చుకోవాలని

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమరావతి స్థానిక ప్రధాన కార్యాలయం నిర్వహించిన హిందీ పక్షోత్సవం మరియు అధికార భాషా అమలు కమిటీ**

**హైదరాబాద్ సెప్టెంబర్ 22, 2026** హైదరాబాద్‌లోని అమరావతి స్థానిక ప్రధాన కార్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధికార భాషా అమలు కమిటీ సమావేశం 21.09.2026న జరిగింది. ఈ సమావేశానికి అమరావతి సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ సుశీల్ కుమార్ అధ్యక్షత వహించారు. జనరల్ మేనేజర్ నెట్‌వర్క్ 1, శ్రీ ప్రఫుల్ కుమార్ జెనా, జనరల్ మేనేజర్ నెట్‌వర్క్ 2, శ్రీ కుందన్ జ్యోతి, డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ సుశీల్ కుమార్ హన్స్ మరియు డిప్యూటీ జనరల్ మేనేజర్లు సహా అమరావతి సర్కిల్ మేనేజ్‌మెంట్ కమిటీ గౌరవ సభ్యులు ఈ సమావేశానికి విచ్చేశారు. ప్రారంభంలో, డిప్యూటీ జనరల్ మేనేజర్ మరియు డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అయిన శ్రీ సుశీల్ కుమార్ హన్స్, గౌరవనీయ సభ్యులందరికీ లాంఛనంగా స్వాగతం పలికారు. తన స్వాగతోపన్యాసంలో, బ్యాంకులో అధికార భాషా రంగంలో జరుగుతున్న పనుల గురించి ఆయన అందరికీ తెలియజేశారు. బ్యాంకు చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ చల్లా శ్రీనివాసులు శెట్టి జారీ చేసిన హిందీ దివస్ సందేశాన్ని జనరల్ మేనేజర్ నెట్‌వర్క్ 1, శ్రీ ప్రఫుల్ కుమార్ జెనా చదివి వినిపించారు.

అనంతరం, తన అధ్యక్షోపన్యాసంలో, కమిటీ ఛైర్మన్ మరియు డివిజన్ చీఫ్ జనరల్ మేనేజర్ అయిన శ్రీ సుశీల్ కుమార్, ప్రతి విభాగంలోనూ రోజువారీ పనులను వీలైనంత వరకు హిందీలోనే నిర్వహించాలని అందరికీ విజ్ఞప్తి చేశారు. బ్యాంకులో అధికార భాషా రంగంలో సాధిస్తున్న పురోగతిని, హిందీని ప్రోత్సహించడానికి జరుగుతున్న ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. ఈ పురోగతిని కొనసాగిస్తూనే, దానిని మరింత వేగవంతం చేయడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని ఆయన పేర్కొన్నారు. హిందీ మాట్లాడే అధికారులు తెలుగు నేర్చుకోవాలని కూడా ఆయన ప్రోత్సహించారు. ఈ సందర్భంగా, చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ సుశీల్ కుమార్ ప్రాంతీయ భాషల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు హిందీ మాట్లాడే సిబ్బంది ప్రాంతీయ భాషలను నేర్చుకోవడంలో





ఆసక్తి కనబరచాలని కోరారు. ఈ సందర్భంగా, చీఫ్ జనరల్ మేనేజర్ చేతుల మీదుగా "తెలుగు నేర్చుకోండి" అనే పేరుతో ఒక బుక్‌లెట్‌ను హిందీలో మౌస్ క్లిక్‌తో డిజిటల్‌గా విడుదల చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 2026 సెప్టెంబర్ 14 నుండి 2026 సెప్టెంబర్ 30 వరకు హిందీ పక్షోత్సవాన్ని జరుపుకుంటున్నారనేది గమనార్హం. ఈ హిందీ పక్షోత్సవం సందర్భంగా, సిబ్బంది కోసం అధికార భాషలో సాధారణ విజ్ఞాన పోటీ, శీర్షిక రచన పోటీ, మరియు హిందీ చర్చా పోటీలతో సహా పలు పోటీలను నిర్వహిస్తున్నారు. వీలైనంత ఎక్కువ మంది సిబ్బంది అన్ని పోటీలలో ఉత్సాహంగా పాల్గొని, అధికార భాష అమలుకు సానుకూల వాతావరణాన్ని కల్పించాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. హిందీ నోట్-రైటింగ్ పోటీల విజేతలకు చీఫ్ జనరల్ మేనేజర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (అధికార భాష), శ్రీ వినయ్ కుమార్ సింగ్ మరియు అధికార భాషా విభాగం వారు నిర్వహించారు. ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.

# గణేష్ ఉత్సవాల్లో ఘనంగా సేవా కార్యక్రమాలు



**అబ్దుల్లాపూర్ మెట్టు, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)** గౌరినందన సేవా సమితి ఆధ్వర్యంలో మూసారాంబాగ్ టీ జంక్షన్‌లో గణేష్ ఉత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులకు, స్థానిక ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కొండ సంపత్, సుబ్బరి విశాల్, శశికాంత్, శివరామ్, వినోద్, సుందర్, సాయి, అఖిల్, మనోజ్, శివ, హరీష్, శ్రీమంత్, జయంత్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.సోమవారం అన్నదానం గణేష్ ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 21న సోమవారం సాయంత్రం 7 గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించి గణనాథుడి ఆశీస్సులు పొందాలని కోరారు. ఉత్సవ కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు గణేష్ చతుర్థి శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయక చవితి వేడుకల్లో ఘనంగా అన్నదానం

**సేవా కార్యక్రమంలో పాల్గొన్న శరణ్‌కుమార్, అరవింద్ యాదవ్, రాజు**



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సరూర్నగర్ వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా ఉన్న శ్రీ సాయి టిఫిన్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 300--350 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో శరణ్‌కుమార్, ఆర్. అరవింద్ యాదవ్, రాజు ప్రత్యేకంగా పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రజలందరికీ గణేష్ చతుర్థి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, శ్రేయస్సు నెలకొనాలని ఆకాంక్షించారు.

# బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్‌కు విశేష స్పందన

**ఔత్సాహిక ఫిలిం మేకర్స్ విజ్ఞప్తితో అక్టోబర్ 2 వరకు గడువు పొడిగింపు**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్‌కు విశేష స్పందన లభిస్తోందని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎఫ్‌డీసీ) తెలిపింది.పోటీలో పాల్గొనేందుకు మరింత సమయం కావాలని పలువురు ఔత్సాహిక ఫిలిం మేకర్స్ విజ్ఞప్తి చేయడంతో ఎంట్రీల సమర్పణ గడువును అక్టోబర్ 2 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.టీజీఎఫ్‌డీసీ కార్యాలయంలో చైర్మన్ దిల్ రాజు,మేనేజింగ్ డైరెక్టర్ ఎం. ముకుంద రెడ్డి,ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజు,జ్యూరీ కమిటీ చైర్మన్ హరీష్ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.యువతలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడంతో పాటు ఔత్సాహిక ఫిలిం మేకర్స్‌కు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మరింత అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో గడువును పొడిగించినట్లు సమావేశంలో వెల్లడించారు.తెలంగాణ చరిత్ర, సంస్కృతి,పండుగలు, కళారూపాలతో పాటు ప్రజాపాలన,ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై యువత తమ సృజనాత్మకతను ప్రదర్శించేలా ఈ ఛాలెంజ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్, టీజీఎఫ్‌డీసీ ఈడీ కిషోర్ బాబు,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, విమలక్క, కాసర్ల శ్యామ్, పొన్నం రవిచంద్ర, రచ్చ రవి తదితరులు పాల్గొన్నారు.

# 41 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

**అసిస్టెంట్ కమిషనర్ డి శ్రీనివాస్**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** గ్రేటర్ హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ శంషాబాద్ రాజీవ్ గాంధి ఎయిర్‌ఫోర్ట్ సమీపంలో తనిఖీలు చేపట్టారు.ఈ ఎయిర్ ఫోర్ట్ నుంచి గోవా, ఢిల్లీ ప్రాంతాల నుంచి నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ వస్తుందనే సమాచారం మేరకు రోడ్డుపై ఎయిర్ ఫోర్ట్ నుంచి వచ్చే వాహనాలను తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో 41 నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ డి.శ్రీనివాస్ తెలిపారు. మద్యం బాటిళ్లను శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

# గణేశ్ నిమజ్జనాలు ప్రశాంతంగా.. సురక్షితంగా జరగాలి

**అధికారుల సమన్వయంతో పటిష్ఠ ఏర్పాట్లు**

**స్టేషన్ల వారీగా నిమజ్జనాల పరిస్థితిపై సీపీ రమేశ్ సమీక్ష**

**బందోబస్తుకు 465 మంది అదనపు పోలీసు సిబ్బంది**

**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 22 (ప్రజాజ్యోతి):** గణేశ్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేశ్ ఆదేశించారు.నిమజ్జనాలు పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని,ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. సైబరాబాద్ కమిషనరేట్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పోలీస్‌స్టేషన్ల వారీగా నిమజ్జనాల పరిస్థితి, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు.

నిమజ్జనాల పరిస్థితిపై ఆరా ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు ఎన్ని గణేశ్ విగ్రహాలు నిమజ్జనం పూర్తయ్యాయి, ఇంకా ఎన్ని విగ్రహాలు నిమజ్జనం కావాల్సి ఉందనే వివరాలను సీపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ప్రజలు, గణేశ్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆరా తీశారు. నిమజ్జన మార్గాల్లో ఎక్కడైనా ట్రాఫిక్ రద్దీ, వాహనాల పార్కింగ్ సమస్యలు, మార్గాల విషయంలో ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలపై క్షేత్రస్థాయి పరిస్థితిని అధికారులతో చర్చించారు.

రద్దీ నియంత్రణకు ముందస్తు చర్యలు..

నిమజ్జన మార్గాల్లో రద్దీ ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీ సూచించారు. ప్రధాన కూడళ్లు, నిమజ్జన కేంద్రాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు, ట్రాఫిక్ విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. నిమజ్జన మార్గాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చోట సిబ్బందిని వెంటనే మోహరించాలని సూచించారు.

అన్ని శాఖలతో సమన్వయం..

పోలీసులు, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, ఇతర సంబంధిత శాఖల మధ్య సమన్వయం కీలకమని సీపీ పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమాల్లో చిన్న సమస్య కూడా పెద్ద ఇబ్బందిగా మారకుండా అధికారులు ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని, నిమజ్జనాలు పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.





**మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యం**

నిమజ్జన ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని సీపీ స్పష్టం చేశారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో తోపులాటలు జరగకుండా బారికేడ్లు, పోలీసు సిబ్బంది మోహరింపు తదితర చర్యలను సమర్థంగా అమలు చేయాలని చెప్పారు.గణేశ్ నిమజ్జనాలు భక్తిశ్రద్ధలతో పాటు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలి. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి. నిమజ్జన మార్గాల్లో రద్దీ ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. సమస్య తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలి అని సీపీ డా. ఎం. రమేశ్ తెలిపారు.

బందోబస్తుకు 465 మంది అదనపు సిబ్బంది

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గణేశ్ నిమజ్జనాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు అదనపు పోలీసు బలగాలను రప్పించారు. ఇతర జిల్లాలు, పోలీసు యూనిట్ల నుంచి రెండు దశల్లో మొత్తం 465 మంది అదనపు సిబ్బందిని బందోబస్తుకు వినియోగిస్తున్నారు. తొలి దశలో 189 మంది, రెండో దశలో 276 మంది సిబ్బంది సైబరాబాద్‌కు చేరుకున్నారు.ఈ అదనపు బలగాల్లో 5 మంది ఏసీపీలు, 6 మంది సీఐలు/రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, 18 మంది ఎస్ఐలు/ఆర్ఎస్ఐలు, 99 మంది ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు, సుమారు 250 మంది పోలీసు కానిస్టేబుళ్లు, 11 మంది మహిళా కానిస్టేబుళ్లు, 74 మంది హోంగార్డులు ఉన్నారు. జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలతో పాటు టీజీపీఏ, పీటీసీ వరంగల్, మల్టీ-జోన్--2 నుంచి ఈ అదనపు బలగాలను రప్పించారు.

నిమజ్జన మార్గాలు, కేంద్రాల్లో మోహరింపు

అదనపు పోలీసు బలగాలను నిమజ్జన మార్గాలు, నిమజ్జన కేంద్రాలు, ప్రధాన కూడళ్ల వద్ద మోహరించారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు వీరిని వినియోగిస్తున్నారు.నిమజ్జన కార్యక్రమాలు పూర్తయ్యే వరకు బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల భద్రతపై నిరంతర నిఘా కొనసాగించనున్నారు.

పోలీసులకు ప్రజలు సహకరించాలి

నిమజ్జనానికి వెళ్లే భక్తులు పోలీసుల సూచనలు, ట్రాఫిక్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సీపీ కోరారు. వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపివేయాలని,నిమజ్జన ప్రాంతాల్లో తోపులాటకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్నారులు,వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు.అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని పోలీసు సిబ్బందిని సంప్రదించాలని,నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా,సురక్షితంగా పూర్తయ్యేందుకు పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు.నిమజ్జనాలు పూర్తయ్యే వరకు సమన్వయం, అప్రమత్తత, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సీపీ స్పష్టం చేశారు.సమీక్ష సమావేశంలో సీఎంసీ కమిషనర్ సృజన, జాయింట్ సీపీ సర్ప్రీత్ సింగ్, శేరిలింగంపల్లి డీసీపీ చింతమనేని శ్రీనివాసరావు, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి,అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 111 జీవో మొయినాబాద్ మున్సిపాలిటీ అధికారులు ఎత్తి వేశారా?

**అనుమతులు లేకుండానే ప్లాట్లుగా వ్యవసాయ భూమి**

**పెద్దమంగళారం రెవెన్యూ పరిధిలో వెలుగులోకి అక్రమ వెంచర్**

**జేబీఐటీ కళాశాల ఎదురుగా వెంచర్‌పై జేసీబీతో కూల్చివేత**

**మొయినాబాద్‌లోనూ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదంటూ ప్రశ్నలు**

**మున్సిపల్ కమిషనర్ ఎందుకు స్పందించడం లేదంటూ స్థానికుల నిలదీత**

**మొయినాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాల పరిధిలో జీవో 111 నిబంధనల ఉల్లంఘనలపై మరోసారి చర్చ మొదలైంది. నిబంధనలకు విరుద్ధంగా అనధికారిక నిర్మాణాలు, లేఅవుట్లు, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారం రెవెన్యూ పరిధిలో తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ వెంచర్ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. పెద్దమంగళారం సర్వే నంబర్ 306/ఏలో సుమారు 5 ఎకరాల 5 గుంటల వ్యవసాయ భూమిని అవసరమైన అనుమతులు లేకుండానే ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ రికార్డుల్లో భూమి వ్యవసాయ భూమిగానే కొనసాగుతున్నప్పటికీ, లేఅవుట్ తరహాలో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు వారు చెబుతున్నారు.

ఇదీ వెంచర్ తీరు.. స్థానికుల సమాచారం ప్రకారం వెంచర్‌లో 25 అడుగుల అంతర్గత రోడ్లు, 30 అడుగుల ప్రధాన రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. వ్యవసాయ భూమిని ఇతర అవసరాలకు వినియోగించాలంటే సంబంధిత నిబంధనల ప్రకారం అనుమతులు, భూమి మార్పిడి ప్రక్రియలు అవసరమని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే ఈ వెంచర్‌కు



అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

జేబీఐటీ ఎదురుగా కూల్చివేతపై చర్చ

జేబీఐటీ కళాశాల ఎదురుగా అనుమతులు లేని వెంచర్‌పై మున్సిపాలిటీ అధికారులు గతంలో జేసీబీతో కూల్చివేత చర్యలు చేపట్టినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. అదే తరహాలో మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇతర అనుమానాస్పద లేఅవుట్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. హైడ్రా దృష్టి సారించాలంటూ డిమాండ్

జంట జలాశయాల పరిరక్షణ, నిబంధనల అమలుపై ప్రభుత్వం దృష్టి సారిస్తున్న నేపథ్యంలో అనుమానాస్పద లేఅవుట్లపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. హైడ్రా కూడా ఈ ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణాలు, లేఅవుట్లపై వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని పలువురు కోరుతున్నారు.




అనుమతులు లేకుండా పనులు జరుగుతున్నట్లు అధికారుల పరిశీలనలో తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లేఅవుట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ స్పందించి ప్రజలకు వాస్తవ వివరాలు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు,

# భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు జంగయ్య గౌడ్ సభ్యత్వానికి రాజనామా

**భారతీయ జనతా పార్టీకి 30 ఏళ్లుగా పనిచేసిన గుర్తింపు లేదు**

**తలకొండపల్లి,సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి** రంగారెడ్డి జిల్లా గట్టుఇప్పలపల్లి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుండ్రాత్రి జంగయ్య గౌడ్ గత 30 సంవత్సరాల.బీజేపీ.సభ్యత్వానికి రాజీనామా చేశారు. 30 ఏళ్లుగా బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి వినలేని సేవలు చేశానని అయినా పార్టీ గుర్తించకపోవడంతో మనస్థాపానికి గురై పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. 30 ఏళ్లుగా సామాన్య కార్యకర్తగా మండల సీనియర్ నాయకుడుగా బిజెపి పార్టీ గట్టు ఇప్పలపల్లి లో సర్పంచ్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన జంగయ్య ఈరోజు భారతీయ జనతా పార్టీలో సామాన్య కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని తెలపడం జరిగింది. బిజెపి పార్టీ అధిష్టానం కూడా ఎవరు పని చేస్తున్నారు ఎవరు ఫోటోలకు ఫోజు ఇస్తున్నారు తెలుసుకోవాలని నిజమైన కార్యకర్తలకు అవమానం జరిగినట్టుగా భావిస్తూ నా సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు జంగయ్య గౌడ్ తెలిపారు.





# ఖైరతాబాద్ మహాగణపతి సేవలో బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి

**సాదరస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు**

**స్వామివారికి లడ్డూ ప్రసాదం అందజేసిన కీర్తిరెడ్డి**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు,సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి.గణేష్ నవరాత్రి వేడుకలలో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి ఖైరతాబాద్‌లో ప్రతిష్ఠించిన 69 అడుగుల పంచముఖ సంకటహర మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి లడ్డూను సమర్పించారు.ఈ సందర్భంగా కీర్తిరెడ్డికి సాదర స్వాగతం పలికిన ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖశాంతులు,సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.భక్తుల కష్టాలు తొలగి ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, ఆనందం కలగాలని మహాగణపతిని ప్రార్థించినట్లు తెలిపారు. స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.



# విఘ్న వినాయకుడికి గణ వీడ్కోలు

**నందిగామ,అంతిరెడ్డి గూడలో ఘనంగా గణపయ్య నిమర్జన శోభ యాత్ర**

**హాజరైన ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి**


**నందిగామ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** నందిగామ మండల కేంద్రంతో పాటు అంతిరెడ్డిగూడ గ్రామంలో గణేష్ నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా, కోలాహలంగా జరిగాయి. నవరాత్రులలో భక్తుల పూజలందుకున్న విఘ్న వినాయకుడికి భక్తులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జన ఊరేగింపునకు ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన వేడుకను ఇంత వైభవంగా, ప్రశాంత వాతావరణం లో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు,యువతకు మరియు భక్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆ విఘ్నేశ్వరుడి చల్లని చూపు నందిగామ,అంతిరెడ్డిగూడ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంతిరెడ్డి గూడ సర్పంచ్ మంజుల యాదగిరి, నందిగామ మాజీ సర్పంచ్ వంకాయల రామ్ రెడ్డి(రామన్న ),మాజీ ఎంపిటిసి దామోదర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కుమార్ గౌడ్,నాయకులు తుమ్మల జగన్,తుమ్మల నరసింహులు,అంబటి అంజి,మైపాల్,తుప్పుడు కృష్ణ, ఆర్ రంజిత్ రెడ్డి,===,భజన కోట,రాక్ స్టార్ తదితర కమిటీ సభ్యులు మరియుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ లో ఘనంగా గణనాధుని నిమజ్జనం

**లడ్డూ వేలంలో పోటీపడిన భక్తులు**







**తలకొండపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో మహాబోధి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని నిమజ్జన కార్యక్రమం కన్నుల పండుగగా, భక్తి శ్రద్ధలతో మంగళవారం ఘనంగా కొనసాగింది.గ్రామంలో గత తొమ్మిది రోజుల క్రితం మహాబోధి యూత్ సభ్యులు వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి,నిత్యం ప్రత్యేక పూజలు,భజనలు,అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాధుడికి మంగళవారం అంతిమంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.నిమజ్జనానికి ముందు ఆలయ ప్రాంగణంలో లడ్డూ వేలం పాట కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ లడ్డూ వేలం పాటలో గ్రామస్తులు,భక్తులు,యువకులు ఎంతో ఆసక్తిగా,ఉత్సాహంగా పాల్గొన్నారు.భక్తి భావంతో లడ్డూను దక్కించుకోవడానికి భక్తులు పోటీపడ్డారు.అందులో గణనాధుని మొదటి లడ్డూను గ్రామానికి చెందిన కాకి శ్రీను కుటుంబ సభ్యులు రూ. 15,000/- రూపాయలతో కైవసం చేసుకున్నారు.రెండవ లడ్డూను రూ. 9,000/- రూపాయలకు మరో భక్తుడు దురుబాయి యాదయ్య కుటుంబ సభ్యులు వేలంలో దక్కించుకున్నారు.లడ్డూను కైవసం చేసుకున్న కుటుంబ సభ్యులకు నిర్వాహకులు ప్రత్యేకంగా సన్మానించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.లడ్డూ కైవసం చేసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని,స్వామి వారి కృపతో తమ కుటుంబం సుఖ సంతోషాలతో ఉంటుందని కాకి శ్రీను, దోరుబాయి యాదయ్య కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మంగళహారతులు ఇచ్చారు.వచ్చే యడాది గణనాధుని ప్రతిష్టించి కమిటీ నిర్వాహకులకు అందజేస్తానని గ్రామానికి చెందిన దరువుల రాజు కుటుంబ సభ్యులు ఆలయ ప్రాంగణంలో ప్రకటించారు.ఆ తర్వాత డీజే,కోలాటాల నడుమ గణపతి విగ్రహాన్ని ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్లారు.గణపతి బప్పా మోరియా” నినాదాలతో గ్రామం మార్మోగిపోయింది.మహిళలు బతుకమ్మలతో యువకులు డ్యాన్సులు చేస్తూ,భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.గ్రామ పొలిమేరల నుండి చెరువు వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు.చెరువు వద్ద సంప్రదాయబద్ధంగా గణపతి నిమజ్జనాన్ని పూర్తి చేశారు.వచ్చే సంవత్సరం గణేష్ ఉత్సవాలను మరింత ఘనంగా,ఐక్యతతో నిర్వహిస్తామని మహాబోధి యూత్ మరియు కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహాబోధి యూత్

# ఎస్ఐఆర్ 73,487 నోటీసుల జారీ పూర్తి -- 34,687 నోటీసులకు విచారణలు

పరిగి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి): పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది. సెప్టెంబర్ 22 సాయంత్రం 4 గంటల నాటికి మొత్తం 73,487 నోటీసులు జారీ చేయగా, వాటిలో 73,475 నోటీసులు పంపిణీ పూర్తయ్యాయి. కేవలం 12 నోటీసుల పంపిణీ మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు అధికారుల నివేదిక వెల్లడించింది. నియోజకవర్గంలోని 305 పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహిస్తున్న ఈ ప్రక్రియలో ఇప్పటివరకు 34,687 విచారణలు పూర్తి కాగా, 36,691 కేసుల్లో విచారణ తేదీలు ముగిశాయి. మరో 10 కేసులు రీషెడ్యూల్ చేయబడ్డాయి.
విచారణ అనంతరం 901 కేసులు పెండింగ్‌లో ఉండగా, 2,894 దరఖాస్తులను అధికారులు ధృవీకరించారు. అర్హతల పరిశీలన ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో నోటీసులకు సంబంధించిన 31,800 కేసులు తుది ప్రచురణ కోసం నిల్వ చేయగా, ఇతర అంశాలకు సంబంధించిన 65,050 కేసులు కూడా తుది ప్రచురణ కోసం నిల్వ చేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. నోటీసుల అందజేతలో పూడూర్, కుల్కచర్ల, చౌడాపూర్, దోమ, గండీడ్, మొహమ్మదాబాద్ మండలాల్లో అధికారులు లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు వేగవంతం చేశారు. విచారణలు పూర్తైన కేసుల వివరాలను ఎలక్ట్రానిక్ డేటాబేస్‌లో నమోదు చేస్తూ తుది ఓటర్ల జాబితా సిద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నారు. పరిగి ఈఆర్ఓ ఆర్డీఓ కార్యాలయం పర్యవేక్షణలో ఏఈఆర్‌వోలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, బీఎల్‌వోలు సమన్వయంతో ఇంటింటి ధృవీకరణ, నోటీసుల అందజేత, అభ్యంతరాల విచారణలను




నిర్వహిస్తున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పెండింగ్‌లో ఉన్న విచారణలను త్వరితగతిన పూర్తి చేసి, ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ మేరకు తుది ఓటర్ల జాబితా ప్రచురణకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు.

# పరిగిలో తాత్కాలిక డీఎస్పీ కార్యాలయ భవనం పరిశీలన..

**ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి**

పరిగి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి): పరిగి పట్టణంలో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక డీఎస్పీ కార్యాలయ భవనాన్ని పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ భవనంలోని వివిధ గదులు, పోలీస్ సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు, ప్రజలకు అందించే సేవలకు సంబంధించిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. తాత్కాలిక డీఎస్పీ కార్యాలయం అందుబాటులోకి రావడంతో పరిగి పరిధిలోని ప్రజలకు పోలీస్ శాఖ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల



పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కార్యాలయ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మేడిపల్లి త్రిశూల్ యువజన సంఘం గణపతి లడ్డూ వేలం

**రూ.30 వేలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న వార్డు సభ్యులు శ్రీశైలం**
**యువత సమాజ సేవలో ముందుండాలి మేడిపల్లి సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్**



మొయినాబాద్ : సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో త్రిశూల్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో లడ్డూ ప్రసాదాన్ని 9వ వార్డు సభ్యురాలు బట్టు మాధవి శ్రీశైలం రూ.30 వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, గ్రామస్థులు వార్డు సభ్యులు శ్రీశైలంను అభినందించారు. కార్యక్రమంలో మేడిపల్లి సర్పంచ్ మల్కాపురం శ్రీనివాస్ ముదిరాజ్, 1వ వార్డు సభ్యురాలు మమత రమేష్, త్రిశూల్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్కాపురం శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ... యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో యువజన సంఘాలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. యువత ఐక్యతతో ముందుకు సాగితే సమాజంలో అనేక మంచి మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. త్రిశూల్ యువజన సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల సహకారంతో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడతామని సంఘం సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చేవెళ్లలో లడ్డూలకు భారీ డిమాండ్!

**వీరభద్ర కాలనీలో రూ.2.06 లక్షలు.. హౌసింగ్ బోర్డులో రూ.4.80 లక్షలు**





చేవెళ్ల, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి): చేవెళ్ల మున్సిపల్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడి లడ్డూ వేలం పాటలు ఉత్సాహంగా సాగాయి. భక్తులు పోటాపోటీగా పాల్గొని లడ్డూలను దక్కించుకున్నారు. వీరభద్ర కాలనీలో తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడి లడ్డూను ఎస్పీ గ్రూప్ సభ్యులు సాయి కిరణ్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి పురుషోత్తం రెడ్డి రూ.2 లక్షల 6 వేలకు సొంతం చేసుకున్నారు. హౌసింగ్ బోర్డు వార్డులో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం కూడా ఉత్సాహంగా జరిగింది. ఈ వేలంలో మిట్ట సత్యనారాయణ వెంకట రంగారెడ్డి రూ.4,80,001లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. చంద్రారెడ్డి నగర్ కాలనీలో నిర్వహించిన మహాగణపతి లడ్డూ వేలంలో ఎర్రోని కొట్టాల శివశంకర్ రూ.82 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. రెండో లడ్డూను గోనే రోహిత్ రెడ్డి (తండ్రి: గోనే ప్రతాప్ రెడ్డి) రూ.58 వేలకు కైవసం చేసుకున్నారు. వేలం పాటల సందర్భంగా ఆయా కాలనీల్లో భక్తుల సందడి నెలకొంది.

# విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు..

**పాల్గొన్న సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్**



బషీరాబాద్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో నవాంద్గి సొసైటీ నూతన చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలంతా ప్రశాంతంగా, సంతోషంగా ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మ్స్‌లో పసికందుల మృతి బాధాకరం

**– ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతా చర్యలు పటిష్ఠం చేయాలి**
**– డా. మెతుకు ఆనంద్**

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ముగ్గురు పసికందులు మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ అన్నారు. ప్రమాదంలో గాయపడిన మరో 23 మంది చిన్నారులకు అత్యవసరంగా మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. చిన్నారుల వార్డులోనే ప్రమాదం జరగడం ఆసుపత్రుల నిర్వహణ, విద్యుత్, ఫైర్ సేఫ్టీపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. ఘటనపై ఉన్నతస్థాయి నిష్పక్షపాత విచారణ జరిపి, నిర్లక్ష్యం తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో చిన్నారుల వార్డులు, ఎన్ఐసీయూ లు, ఐసీయూ లు, విద్యుత్ వ్యవస్థలు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లను నిపుణులతో తక్షణమే తనిఖీ చేయించాలని కోరారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు.




# ప్లాటు చూపించేందుకు వెళ్లిన యువకుడిపై దాడి

**సెల్‌ఫోన్‌తో తలపై కొట్టడంతో తీవ్ర గాయం.. పోలీసులకు ఇరువర్గాల ఫిర్యాదు**



పరిగి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):ప్లాటు చూపించేందుకు వెళ్లిన ఓ యువకుడిపై ఘర్షణకు దిగిన వ్యక్తులు సెల్‌ఫోన్‌తో దాడి చేయడంతో తలకు తీవ్ర గాయమై రక్తస్రావమైన ఘటన పరిగి మున్సిపల్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడు పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం పోలీసులను ఆశ్రయించాడు.
పరిగి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో సర్వే నంబర్ 202లో కొన్నేళ్ల క్రితం లే-అవుట్ చేసినట్లు బాధితులు తెలిపారు. అందులోని ఓ ప్లాటును ఇతరులకు చూపించేందుకు సయ్యద్ అతిబ్, జమా ముస్తా, ముజమిల్ కలిసి ఆదివారం మధ్యాహ్నం అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో సదరు ప్లాటు తమకు సంబంధించినదంటూ భవాని థియేటర్ యాజమాన్యానికి చెందిన జాదవ్ చందర్ రావు, రవి చందర్, శివ చందర్ వారితో వాగ్వాదానికి దిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో ఇరువర్గాల మధ్య తోపులాట, దాడి జరిగినట్లు సమాచారం. ఈ క్రమంలో శివ చందర్ సెల్‌ఫోన్‌తో జమా ముస్తా తలపై కొట్టడంతో తలకు తీవ్ర గాయమై రక్తస్రావమైనట్లు బాధితులు తెలిపారు. వెంటనే అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

# ఎంపీడీవో కార్యాలయంలో అవినీతి ఆరోపణలు

**మాజీ సర్పంచ్ శంకర్ వద్ద రూ.20 వేలు డిమాండ్ చేశారంటూ ఆరోపణ**






బషీరాబాద్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనకు రావాల్సిన బిల్లు చెల్లింపు విషయంలో ఎంపీడీవో రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారని మాజీ సర్పంచ్ శంకర్ ఆరోపించారు.శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గతంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి రూ.1.20 లక్షల మేర ఎంబీ రికార్డు నమోదై ఉందన్నారు. సదరు పనికి సంబంధించిన బిల్లు చెల్లించాలని ఎంపీడీవో ను కోరగా, రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపించారు.తనకు రావాల్సిన బిల్లు చెల్లించేందుకు డబ్బులు డిమాండ్ చేయడం సరికాదని శంకర్ పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# బాధితులను పరామర్శిస్తే పోలీసుల దాడులా..

**డా. మెతుకు ఆనంద్ ఆగ్రహం**

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి): వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో పైకప్పు పెచ్చులు ఊడి గాయపడిన బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌ను పోలీసులు అడ్డుకున్న ఘటనపై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ తీవ్రంగా స్పందించారు. బాధితులను పరామర్శించడం కూడా నేరమా? ప్రజల తరఫున ప్రశ్నించే నాయకులపై పోలీసుల దౌర్జన్యమా? అని ఆయన ప్రశ్నించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం ప్రజాప్రతినిధుల బాధ్యతలో భాగమని ఆనంద్ పేర్కొన్నారు. అలాంటి సమయంలో



వినయ్ భాస్కర్‌ను అడ్డుకోవడంతో పాటు ఆయనపై దాడి జరిగినట్లు ఆరోపణలు రావడం ఆందోళనకరమన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో పాత భవనం పైకప్పు పెచ్చులు ఊడి ముగ్గురు గాయపడిన ఘటన ఇప్పటికే ఆసుపత్రి భద్రతపై ప్రశ్నలు లేవనెత్తింది. ఈ ఘటనపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యేతో పోలీసుల వ్యవహారశైలి మరో వివాదానికి దారితీసిందని ఆనంద్ అన్నారు. వినయ్ భాస్కర్‌పై జరిగినట్లు ఆరోపిస్తున్న దాడిపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలను ప్రజల ముందుంచడంతో పాటు, పోలీసుల తప్పిదం ఉన్నట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రజాప్రతినిధులకు ఉందని, ఆ హక్కును అడ్డుకునేలా అధికార యంత్రాంగం వ్యవహరించకూడదని ఆనంద్ అన్నారు. మరోవైపు ఎంజీఎం పాత భవనాల భద్రతను సమగ్రంగా పరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.